ఆదివారం

ప్రజాశక్తి

జూన్ 20, 2004






అధోజగత్తులోకి జారుతున్న యువత...

హ్యాపీ బర్త్‌డే

(20-6-2004 నుండి
26-6-2004 వరకు)

[illegible]
2సం॥. 20.6.2002
[illegible]-సూర్యనారాయణ
విశాఖపట్నం

తాండవతేజ
2సం॥. 20.6.2002
లక్ష్మి-రంగారావు
దర్శి-ప్రకాశం

లక్ష్మీతేజస్వి
9సం॥. 21.6.1995
పుష్పవల్లి-రవీంద్రబాబు
కొండెపాడు-గుంటూరు

అక్షర(వర్ష)
జూన్-24
సంధ్య-కృష్ణ
బెల్లంపల్లి-ఆదిలాబాద్

అఫీరా ఫాతిమా
4సం॥. 24.6.2000
నజీమున్నీసా-నన్నేఖాన్
రాయమాధారం-ఖమ్మం

సారిక
6సం॥. 24.6.1998
గుణశ్రీ-గోపాల్‌రెడ్డి
మెదక్

దాసరి గోకుల్
7సం॥. 25.6.1997
సుధామాధురి-వరప్రసాద్
చిట్టూర్పు-కృష్ణా

బెస్మిత
2సం॥. 26.6.2002
జయంతి-అశోక్‌కుమార్
పూనూరు-ప్రకాశం

మేఘన
3సం॥. 26.6.2001
శ్రీచైతన్య-శ్రీనివాస్
భీమవరం-నల్లగొండ

బి.సూరజ్
4సం॥. 26.6.2000
పరిమళ-మధుసూదన్
ఉక్కునగరం-విశాఖపట్నం

అనీల్
ఎలిశమ్మ-వీరయ్య
గుంటూరు

రాజశ్రీ-రమ్యశ్రీ
2సం॥. జూన్-2002
జయశ్రీ-రామకోటేశ్వరరావు
మహబూబ్‌నగర్

కె. సాయితేజ
5సం॥. జూన్-1999
వరలక్ష్మి-నరేంధర్
కొండమల్లెపల్లి-నల్లగొండ

గమనిక: పదేళ్ళ వరకు వయస్సు గల చిన్నారులందరికీ ఈ 'హ్యాపీ బర్త్‌డే' శీర్షిక కింద ఉచితంగా శుభాకాంక్షలు తెలియచేస్తాం. దీనికి మీరు చేయవలసిందల్లా మీ చిన్నారి పుట్టిన రోజుకు **20** రోజులు ముందుగా ఓ కలర్ ఫొటో జత చేసి మీ చిన్నారి పేరు, పుట్టినతేదీ, తల్లిదండ్రుల పేర్లు, చిరునామా వంటి వివరాలు పంపడమే. ప్రజాశక్తి శుభాకాంక్షలతో మీ చిన్నారి పుట్టిన రోజును ఆనందంగా జరుపుకోండి.

పంపవలసిన చిరునామా:

హ్యాపీబర్త్‌డే, ప్రజాశక్తి ఆదివారం అనుబంధం, 1-1-298/4 ,
స్ట్రీట్ నెం. 1, అశోక్‌నగర్, హైదరాబాద్-20.

లీడర్స్ మెయిల్

టు
ది ఎడిటర్, ప్రజాశక్తి
ఆదివారం అనుబంధం

అసహజ సమాజం... కథనం బాగుంది

ప్రపంచంలో అతి పెద్ద సంపన్నదేశం అమెరికా సమాజంలోని వెర్రితలలను వివరిస్తూ జూన్ 6వ తేదీ ఆదివారం అనుబంధంలో అందించిన 'అసహజ సమాఙం... అమెరికా కవర్ స్టోరీ కళ్ళు తెరిపించే విధంగా ఉంది. భూలోక స్వర్గంలా భావించే అమెరికాను మరో కోణం నుండి చూపించి దాని అసలు స్వరూపాన్ని తెలియచెప్పారు. ఏమైనా మంచి మంచి కవర్ స్టోరీలు అందిస్తున్న ప్రజాశక్తికి అభినందనలు.

– వి.రాంప్రసాద్,
మహబూబ్‌నగర్

రియల్ స్టోరీ బాగుంది

6 జూన్ 2004 ప్రజాశక్తి ఆదివారం అనుబంధంలో రియల్ స్టోరీ శీర్షికన ప్రచురించిన 'ఎదిగిన వామనుడు' బాగుంది. కవర్ స్టోరీ 'అసహజ సమాజం... అమెరికా' ఇద్దరు యువకులకు, ఇద్దరు యువతులకు పెళ్ళిళ్ళు భవిష్యత్‌లో ఇంకా ఎన్నెన్ని అద్భుతాలు జరపగలవో ? ఆరోగ్యం ముక్కుకు సంబంధించిన వ్యాధులు గురించిన వ్యాసం చాలా బాగుంది. '400 ఏళ్ళ నాటి నగరం' చుట్టుపక్కల విశేషాల గుర్చి ఇచ్చిన టూరిస్ట్‌గైడ్ టూరిస్టులకెంతో ఉపయోగపడుతుంది. న్యాయసలహాలు, రుచి, కలస్నేహం పత్రికకు హైలైట్.

6 జూన్, 2004 ఆదివారం అనుబంధంలో రియల్ స్టోరీ శీర్షికన ప్రచురించిన ఎదిగిన వామనుడు నవీందర్ కౌర్‌లాంటి మంచి మనసున్న మగువలు ఈ దేశంలో చాలా అరుదుగా కనిపిస్తారు. అవిటివాడని చూడకుండా ధవెను తన భర్త నవీందర్ కౌర్ అంగీకరించడం చూస్తుంటే ఇంకా ఈ లోకంలో మంచితనం దాగుందని ఈ జంట ద్వారానే తెలుస్తుంది.

– ఎస్. ఈరన్న, ఆదోని.

– మేదూరి సత్యనారాయణ,
తిరువూరు, కృష్ణాజిల్లా.

ఆరోగ్యం శీర్షిక ఉపయోగపడుతోంది

జూన్ 6 ఆదివారం అనుబంధంలో ఆరోగ్యం శీర్షికన ప్రచురించిన 'ముక్కుకు సంబంధించిన వ్యాధులు' ఆద్యంతం ఆసక్తితో చదివింప చేసింది. ముక్కుకు సంబంధించిన వ్యాధుల విశ్లేషణ చాలా బాగుంది. ముక్కుకు వచ్చే ఇన్ఫెక్షన్ల గురించి విపులంగా వివరించారు. అదేవిధంగా ఈ వారం అందించిన కవర్ స్టోరీ కూడా చాలా బాగుంది.

– ఎం.డి.ముస్తఖీమ్, కొల్లాపూర్,
మహబూబ్‌నగర్ జిల్లా.

పెళ్ళిచూపుల కథ సరదాగా ఉంది

జూన్ 6వ తేదీ ఆదివారం అనుబంధంలో ప్రచురించిన వుప్పాల మట్టయ్యగారి 'బాబాయ్ నీకు .. పెళ్ళి సూపులంట' కథ చాలా సరదాగా ఉంది. సగటు మనుషుల పెళ్ళి చూపులు ఎంత విచిత్రంగా ఉంటాయో హాస్యరూపంలో తెలియజేశారు. అమెరికాపై ఇచ్చిన కవర్‌స్టోరీ చాలా బాగుంది. అక్కడ చెలరేగుతున్న స్వలింగ సంపర్క సంస్కృతి మన దేశంలో ప్రవేశించకుండా జాగ్రత్తపడాలి.

– పి.మనోజ్ కుమార్, విజయవాడ

మనలో మాట

పాతొక వింత....

కొత్తొక వింత పాతొక రోత.. ఇది పాత సామెత..

ఇప్పుడు సామెతలు తిరగబడుతున్నాయి...

పాతే వింతగా మళ్ళీ ముందుకొస్తోంది..

మూడు దశాబ్దాల క్రితం ఫ్యాషన్‌గా ఉన్నవి, బాగా వాడుకలో ఉన్నవి తర్వాత అదృశ్యమై మరలా ఇప్పుడు జనాల్లో బాగా వినియోగంలోకి వస్తున్నాయి....

ఒకనాడు ఇళ్ళల్లో మాటలపెట్టె(రేడియో) ఉంటే అదో గొప్ప....

తర్వాత టూ ఇన్ వన్‌లు వచ్చాయి... రేడియోలు మామూలైపోయాయి...

ఆ తర్వాత బొమ్మలపెట్టె(టెలివిజన్)లు వచ్చాయి.. నలుపు తెలుపు మొదలు రంగుల బొమ్మలు, విసిపి, డివిడి, ఎంపీత్రీ వగైరా... వగైరా...వచ్చాయి..

టీవీలు వచ్చాక రేడియోలు మూలనపడ్డాయి... చాలామంది పిల్లలు రేడియో అంటే ఏమిటనే స్థితికి వచ్చారు...మరలా ఇటీవల రేడియోలు ఊపందుకున్నాయి... టీవీల్లో ఏళ్ళతరబడి సా.........గుతున్న సీరియల్స్‌తో విసిగిపోయిన ప్రజలు తిరిగి రేడియోని ఆదరిస్తున్నారు....

ఎలక్ట్రానిక్ వాచీలు వచ్చిన కొత్తలో వాటికోసం జనం ఎగబడేవారు....

రహస్యంగా స్మగ్లింగ్ వస్తువుల్లా వాటిని అమ్మేవారు....

మరి ఇప్పుడో ....

ఒకనాడు రోడ్డుపక్కన దువ్వెనలు, పూసలు అమ్ముకునే సంచారజాతుల వారు ఇప్పుడు వాటిస్థానంలో ఎలక్ట్రానిక్ వాచీలు, రేడియోలు, కాలిక్యులేటర్లు, సెల్‌ఫోన్లు అమ్ముతున్నారు....మళ్ళా ఇప్పుడు పాతకాలం నాటి గడియారాలే చాలా ఖరీదైనవి డబ్బున్నవారి చేతులను అలంకరిస్తున్నాయి...

గతంలో గొట్టాం ప్యాంటులు, లూజ్‌ప్యాంటులు; బెల్‌బాటమ్ ప్యాంటులు ఒకదాని తర్వాత ఒకటి యువకులను ఆకర్షించాయి. ఇప్పుడు అదే వరుస తిరిగి బెల్‌బాటం ప్యాంటులు ఫ్యాషన్ అయ్యాయి. అమ్మాయిల దుస్తులూ అంతే.. పాతవి కొత్తగా .. కొత్తవి పాతగా మారిపోతున్నాయి...

ముప్పయ్యేళ్ళ నాడు పేదవాళ్ళు కాటన్ ప్యాంట్‌లే వేసుకునేవారు... వారికి టెరికాటన్ ప్యాంటులు వేసుకోవడం ఒక కలగా ఉండేది...

ఇప్పుడో... పరిస్థితి తిరగబడింది..టెరికాటన్ ప్యాంటులు రోడ్డుపక్కన తాన్లు పేర్చి అమ్ముతుంటే కాటన్ ప్యాంటులు ఖరీదైన షోరూంలలో రాజభోగంతో అలరారుతున్నాయి....

ఇప్పుడు పేదవాడికి కాటన్ ప్యాంటు వేసుకోవడం ఒక కల...

సామెతలు తిరగబడటం అంటే ఇదేనేమో...

అన్నీ మారిపోతున్నాయి...

సగటు మనిషి జీవితం మాత్రం మారడం లేదు...

ఈ సంచికలో . . .

ఓరా!	. . . 3
కార్టూన్ కదంబం...	. . . 4
కవర్ స్టోరీ	. . . 6
బాలల కథ	. . . 11
బాలనేస్తాలు	. . . 12
రియల్‌స్టోరీ	. . . 14
ఇంతిసంగతులు	. . . 16
కచేరి	. . . 17
ఆరోగ్యం	. . . 18
పుస్తక పరిచయం	. . . 20
న్యాయసలహాలు	. . . 24

ఇంకా...



తల్లీ నిన్ను తలంచి

కథ ... 9, 19

ప్రేమల మార్కెటింగ్

జీవనశైలి ...10



చూడచక్కని సోమనాథ్‌పూర్

టూరిస్ట్‌గైడ్...21

గాయపడిన సముద్రమే కరీముల్లా కవిత్వం

కళాసాహితి . . . 22, 23

ఓరా!



రూపాయి జరిమానా!?

ఆదాయపు పన్ను శాఖ అంటే అందరూ భయపడతారు. ఒకసారి దాని ఉచ్చులో పడితే సాలెగూడులో చిక్కుకున్నట్లే అని అనుభవజ్ఞులు చెబుతారు. కోట్లు ఎగవేసే వారి జోలికి వెళ్ళడానికి భయపడే ఆ శాఖ అధికారులు సామాన్యులను మాత్రం ముప్పుతిప్పలు పెడతారు. వారి లీలలు చూస్తే ఇది నిజమేననిపిస్తుంది. ఇటీవల ముంబయిలోని ఒక ఉద్యోగి ఆదాయపు పన్ను శాఖ నుండి వచ్చిన తాఖీదు చూసి షాకయ్యాడు. మార్చి ఆఖరుతో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి అతను చెల్లించవలసిన పన్నులో ఒక రూపాయి తక్కువ కట్టాడట. వెంటనే ఆ రూపాయి చెల్లించాలని లేకపోతే పన్ను ఎగవేత కేసు వంటి పరిణామాలు ఎదుర్కొనాల్సి ఉంటుందని దాని సారాంశం! కాని రూపాయి ఎక్కడా కట్టించుకోవడం లేదు. ఆ రూపాయి కోసం 50 రూపాయల చలానా కట్టి ఆదాయపు పన్ను శాఖ వారికి అందించాడట?! అలా చేయకపోతే పన్ను ఎగవేసినందుకు అరెస్టవుతాడుగా....?

జపాన్‌లో తగ్గిపోతున్న జనాభా

మనదేశంలో జనాభాను అరికట్టేందుకు ప్రభుత్వాలు సతమతమవుతుంటే జపాన్ ప్రభుత్వ అధికారులు మాత్రం తగ్గిపోతున్న జనాభాను పెంచడం కోసం ఆందోళన పడుతున్నారుట?! మరో రెండేళ్ళలో జనాభా సంక్షోభం వస్తుందని అక్కడి అధికారుల ఆందోళన. విశ్రాంతి లేని జీవితాలు, భార్యా భర్తలు చెరోచోట జీవించడం, విడాకులు పెరగడం వంటి అనేక సామాజిక సమస్యల కారణంగా జనాభా తగ్గిపోతోందని విశ్లేషిస్తున్నారు. డ్యూరెక్స్ అనే కండోమ్ కంపెనీ చేసిన సర్వేలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. సర్వే నివేదిక బహిర్గతం కాగానే ప్రభుత్వం మేలుకొని ఈ సమస్యను ఎలాగైనా పరిష్కరించాలని నిర్ణయించుకుందట. 1990లో ప్రతి వెయ్యి జంటలకు 1.3 విడాకుల కేసులు రాగా, ప్రస్తుతం ఆ సంఖ్య 2.08కి పెరిగిందట. దేశంలో సంభవిస్తున్న మరణాల సంఖ్య ఆధారంగా ఏటా 21 లక్షల జననాల అవసరం అయితే గత ఏడాది కేవలం 11 లక్షల జననాలే జరిగాయట. 2006 తర్వాత కూడా జననాలు పెరగకుంటే సంక్షోభం తీవ్రమవుతుందని జపాన్ ప్రభుత్వం ఆందోళన పడుతోంది.

చేపపిల్లోడు

కొందరికి కొన్ని విద్యలు పుట్టుకతోనే అబ్బుతాయి.. మరికొందరు చాలా చిన్నవయస్సులోనూ... మరీ పాలుతాగే వయస్సులోనూ నేర్చుకుంటారు. అలహాబాద్‌కు చెందిన మానస్ అనే రెండేళ్ళ బుడతడు యమునా నదిని ఆ ఒడ్డునుండి ఈ ఒడ్డుకు ఈది రికార్డుల కెక్కాడు. కిలోమీటరు వెడల్పు గల నదిని ఆ రెండేళ్ళ పిల్లోడు 26 నిముషాల్లో ఈదేశాడట? ఇంకా అమ్మ వడిలో పడుకుని సీసాతో పాలుతాగే ఆ పసివాడి సాహసం చూసి అందరూ ముక్కున వేలేసుకున్నారట?! పడవ నడిపే మానస్ తండ్రి త్రిభువన్ నిషాద్ తన కొడుకుకు పదకొండు మాసాల నాటి నుండే నీటిలో ఈదడం నేర్పాడట. అందుకే చేపపిల్లలా యమునా నదిని దాటేసి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో ఎక్కాడు.

కార్టూన్ కదంబం


ఇళ్లు ఉన్నవారి రికార్డులు సేకరిస్తున్నాడుట సార్!
ప్రభుత్వం వద్ద ఇళ్లులేని వారి రికార్డుల్లేవు: సిఎం


మన పార్టీనే సన్యాసుల పార్టీ మళ్లీ కొత్తగా పుచ్చుకోవాల్సిన అవసరం ఏముంది
సింఘాల్
వాజ్‌పేయి, అద్వానీలు సన్యాసం పుచ్చుకోవాలి — సింఘాల్
నారు


మోడీని వెనకేసుకురావట్లేదుట సార్, ఇదివరకే తొలగించాలని మాట్లాడి పరువు పోగొట్టుకున్నాడుట అందుకని...
మోడీపై మాట్లాడం — తేదే
మోడీని వెనకేసుకొచ్చిన ఆరెస్సెస్

కావలెను...

సరళంగా ఇంగ్లీషు మాట్లాడటం తెలుసా మీకు?

ఉద్యోగ ప్రకటనలలోను, ఇంటర్వ్యూలలోను ఇలాంటి ప్రశ్న ఉండటం మీరు గమనించే ఉంటారు.

'Yes' అంటే ఆ ఉద్యోగం మీకే !

కావలసిన విద్యార్హతలు, అనుభవం ఉన్నప్పటికీ ఇంగ్లీషు మాట్లాడలేని ఒకే కారణంవల్ల మీకు వచ్చిన అవకాశాలు జారవిడవకండి.

మీ తీరిక వేళలో ప్రతిరోజు అరగంట సమయం కేటాయించి వివేకానంద ఇన్‌స్టిట్యూట్ అందించే సులభమైన శిక్షణ ద్వారా సరళంగా ఇంగ్లీషులో మాట్లాడటం నేర్చుకోండి.

ఇప్పటికి 16 లక్షలకు పైబడినవారు ఈ శిక్షణ మూలంగా ప్రయోజనం పొందారు.

మీరు కూడా ఈ ప్రయోజనం పొందటానికి క్రింద ఉన్న కూపన్ పూర్తిచేసి ఈ రోజే పంపించండి. శిక్షణకు కావలిసిన పాఠాలు **V.P.P.** ద్వారా మీ ఇంటిని వెతుక్కుంటూ వస్తాయి. పోస్ట్‌మేన్‌వద్ద **రూ. 575/-** చెల్లించి తీసుకోండి.

రోజూ అరగంట ప్రాక్టీసు చేయండి. తడబడకుండా ఇంగ్లీషులో మాట్లాడండి.


WANTED

For a reputed company in Vijayawada

MANAGER
RECEPTIONISTS
OFFICE ASSISTANTS

Experienced / Fresh Candidate with good academic back-ground, fluency in English and knowledge of computer may apply to Post Box No. ...
Patamata, Vijayawada-520006.

(044) 24347034

నెంబరుకు ఫోన్ చేస్తే చాలు
శిక్షణ పాఠాలు V.P.P. ద్వారా
ఇంటిని వెతుక్కుంటూ వస్తాయి.

—ఇదిగో కూపన్—

నేను ఇంగ్లీషులో సరళంగా మాట్లాడాలనుకుంటున్నాను. నాకు కోర్సు పాఠాలను **V.P.P.** ద్వారా పంపండి. పోస్టుమేన్‌కి **రూ. 575/-** చెల్లించి పాఠాలను తీసుకుంటాను.

KPS

పేరు: ....

వయసు: .... ఆడ ☐ మగ ☐

చిరునామా: ....

....

.... పిన్‌కోడ్ ....

VIVEKANANDA INSTITUTE

9 (T), Madley Road, T. Nagar, Chennai-600017.

వివేకానంద ఇన్‌స్టిట్యూట్‌యొక్క ప్రత్యక్ష శిక్షణ కేంద్రాలు: HYDERABAD: (S.R.NAGAR ☎ 23714330. DILSUKHNAGAR ☎ 24044352. VANASTHALIPURAM ☎ 24122464. MEHDIPATNAM ☎ 55755888. A.S.RAO NAGAR ☎ 55497992. NARAYANAGUDA ☎ 55155441). RAJAMUNDRY ☎ 2422003. KAKINADA ☎ 2386638. VISAKHAPATNAM ☎ 2738892. VIJAYAWADA ☎ 5530053. GUNTUR ☎ 2238541. NELLORE ☎ 2327702. THIRUPATI ☎ 2252878. CUDDAPAH ☎ 224445. KARIMNAGAR ☎ 2234883. WARANGAL ☎ 2578946. MIRYALGUDA ☎ 230130. ANANTAPUR ☎ 241029. KURNOOL ☎ 248099. NIZAMABAD ☎ 235767. PRODDATUR ☎ 250550.

"దమ్ మారో దమ్
మిట్ జాయే ఘమ్
బోలో సుభహ షామ్
హరే కృష్ణ హరే రామ్"

ఈ హిందీ పాట 1970వ దశకంలో భారతదేశం అంతా మార్మోగింది. మత్తుమందు మాఫియాకి కవచంలా ఆనాడు ఫ్యాషన్ పేరిట ఒక పెద్ద వేవ్ వచ్చింది. అదే హిప్పీ కల్చర్. ఆ హిప్పీవేవ్‌లో మత్తుమందు బానిసత్వానికి జతచేయబడ్డదే హరేకృష్ణ - హరేరామ భక్తి ఉద్యమం. అమెరికా నుంచి వీచిన హిప్పీ వేవ్‌తో చాలా విజయవంతంగా మత్తు మందు వ్యాపారం విస్తరించింది.



గంజాయి మొక్క

అధోజగత్తులోకి జారుతున్న యువత

శంకర్

భక్తిభావంలోను, సంగీతంలోను వున్న తన్మయత్వం అనే అంశకి ఈ మత్తు మైమరపింపుకి అక్రమ సంబంధం కల్పించింది కూడా నీతిలేని అమెరికా కుసంస్కృతే. అందుకే ఒకనాటి గిటారిస్టుల కచేరీలు నుండి నేటి రాప్, పాప్ మ్యూజిక్ పబ్‌ల వరకూ ఈ నార్కోటిక్స్ వికృత చిందులు చూస్తున్నాం. 1980ల్లో ప్రఖ్యాతి గాంచిన యాక్సెల్‌రోజ్, ఫ్రాంక్ జప్పా, జిమ్మీ హండ్రెక్స్, ఎరిక్ క్లాప్టన్, జిమ్మీ పేజ్ లాంటి వాళ్ళు తమ సంగీత ప్రతిభా పాటవాలు ఈ డ్రగ్స్ ఇచ్చిన కిక్కు నుండే వచ్చాయని బహిరంగంగా అంటున్నారు. ఇస్కాన్ లాంటి హరేరామ-హరేకృష్ణ సంఘాల్లో కూడా ఈ డ్రగ్స్ వ్యవహారం నడిచింది.

అంతర్జాతీయ మాఫియా ముఠాలు వెయ్యిన్నొక్క ప్రయోజనాలతో ఈ డ్రగ్స్‌ను యువతపై ప్రయోగిస్తున్నాయి. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న మత్తుమందుల వ్యాపారం భారతదేశ బడ్జెట్‌కు రెట్టింపు ఉంటుంది. కొలంబియా వంటి దేశాల్లో ఈ మాఫియా వల్ల అంతర్యుద్ధం కూడా తలెత్తుతోంది. అంతర్జాతీయంగా జరిగే దొంగ వ్యాపారాల్లో మత్తుమందులే అగ్రస్థానాన ఉన్నాయి. తేలికగా డబ్బుసంపాదించే మార్గాన్ని ఎంచుకునేవారిని మాదకద్రవ్యాలు ఆకర్షిస్తున్నాయి. దీని తర్వాతి స్థానం అక్రమ ఆయుధాలది. అందుకే భక్తి, ముక్తి, రక్తి, ఫ్యాషన్‌ల మాటున ఈ 'మత్తుమందు' వెయ్యి పడగలెత్తింది. యువతను సమస్యల నుండి పక్కదారి పట్టించి, వారిని నిర్వీర్యులను చేస్తోంది. ప్రపంచాన్ని హడలెత్తిస్తున్న మత్తుమందుల వ్యాపారం ఒక సామాజిక సమస్యగా మారుతోంది.

మన కళ్ళెదుట సాధువులు కనబడతారు. పగలంతా అడుక్కుతింటారు. సాయంత్రాల్లో రామభజన చేస్తూ కృష్ణా-రామా అంటూ ఊగిపోతూ ఉంటారు. ఈ భజనకు ఊపు గంజాయిదమ్ము. నేడు ఆధునిక హిప్పీల పాప్ మ్యూజిక్ హోరులో గంజాయి దమ్ము పీకుడు - హెరాయిన్, కొకాయిన్ పొడులు, మార్ఫియా ఇంజెక్షన్‌లే కిక్కు.

డ్రగ్స్, నార్కోటిక్స్ అని పిలవబడే ఈ మత్తు పదార్థానికి ఎన్నో రూపాలు. హెరాయిన్, మార్ఫియా, కొకాయిన్, ఎల్.ఎస్.డీ, మారిజువానా, కెటామిని, జి.బి.హెచ్., రహిపనల్ అనే పేరుతో యువతరం వద్దకు చేరుతున్నాయి. పొడులు, టాబ్‌లెట్స్, ఇంజెక్షన్‌లు, సింగరెట్లు, హుక్కాలుగా ఇది యువతను మాయామశ్చీంద్రలను చేస్తోంది. వాళ్ళను తెలియని పారవశ్యాలకు గురి చేస్తోంది. తమ ఒంటికేం జరుగుతుందో తెలియని మైకానికి బలి చేస్తోంది.

చెన్నయ్‌లో ఓ అందమైన ఆడపిల్ల, మరో మాటకారి చతురతకు పరవశించిపోతోంది. అతని సియారా కారులో పబ్‌కెళ్ళింది. పార్లర్ కెళ్ళింది. సాయంత్రం వరకు అతనితో తిరగటం జ్ఞాపకం ఉంది. కాని సాయంత్రం నుంచి మర్నాటి ఉదయం వరకు ఎక్కడ, ఎలా ఏ విధంగా అనే స్పృహ లేదు. ఉదయాన్నే తాను లేచి తనను చూసుకుంది. ఎవరి గదిలోనో, ఒంటిమీద ఆచ్ఛాదన లేకుండా... పడి వుంది. ఏడుస్తూ దిక్కులు చూస్తున్న ఆమె మంజూధావన్. "డేట్‌రేప్"కి

తల్లి మనసు తలంచి



వెంకటసుబ్బారావు కావూరి

శరత్‌కు బోలెడు ఆశ్చర్యం వేసింది.

తల్లి తనను కొడుతుందనుకున్నాడు. అయితే విచిత్రం. ఆమె అతడ్ని లాలించింది.

"పిచ్చోడా" చొక్కా తొడుక్కోవటం తెలియకపోతే ఎట్లా" అంటూ చిన్నగా గొణిగింది.

ఒక్కొక్కటిగా గుండీలు తీసి ఒంటి నుంచి చొక్కాను విప్పింది.

ఇక తన పని అయిపోయిందనుకున్నాడు శరత్. వీపు విమానం మోత తప్పదనుకున్నాడు. అయితే అదేమీ కాలేదు.

అప్పటిదాకా స్నేహితులతో పాటు చెరువులో దిగి ఆడుకున్నాడు. చొక్కాకు మట్టి అయింది. తల్లికి కనపడనీయకుండా దాన్ని తిరగదిప్పి తొడుక్కున్నాడు. మధ్యాహ్నం బడికి టైం అవుతుండటంతో ఇంటికి వస్తుండగానే బిడ్డ ఇంకా రాలేదేమిటా అని తల్లి వెదుక్కుంటూ ఎదురొచ్చింది.

ఎండలో ఆడిన శరత్‌కు వళ్ళు కమిలినట్లయింది. అది చూసి తల్లి గుండె తల్లడిల్లిపోయింది. "పిచ్చిమొద్దు" అంటూ ముద్దు చేసింది.

చొక్కాకున్న మట్టిని చూసి కూడా ఏమీ అడక్కుండానే "ఇంకొక చొక్కా వేస్తాను పద" అంటూ శరత్‌ను వెంటబెట్టుకుని ఇంటికి చేరింది.

గాబు దగ్గర నిలబెట్టి ఒళ్లంతా రుద్దుతూ కడిగింది. తన చీర కొంగుతో తడి తుడిచి, దండాన ఉన్న చొక్కా తీసి తొడిగింది.

అల్మరా నుంచి డబ్బా తీసి కాసింత కారపూస జేబులో పోసింది. పుస్తకాల సంచి తీసి చేతికిచ్చింది.

"జాగర్తగా వెళ్ళరా నానీ" అంటూ బయటదాకా సాగనంపింది ఆ తల్లి.

అమ్మ ఎంతో మంచిది. శరత్ బుర్ర నిండా అమ్మే నిండిపోయింది. తరగతి గదిలోకి పోయి కూర్చునేదాకా శరత్ మనసు నిండా అమ్మ సీత ఆలోచనే.

* * *

సుయ్...సుయ్...సుయ్

శరత్‌కు కొద్దిగా మెలకువ వచ్చింది. అమ్మ పాలు పిండుతుందంటే వేకువజామున మూడయిందన్నమాట అనుకున్నాడు నిద్ర మత్తులోనే. మళ్ళీ నిద్రలోకి జారుకున్నాడు.

సుర్...సుర్...సుర్... కవ్వం కదులుతోంది.

శరత్‌కు మళ్ళీ మెలకువ వచ్చింది. అంటే మరో అరగంట గడిచిందని అర్థం అయింది.

"నానీ లేవరాదూ? ఏదో చదువుకోవాలి, లేపమన్నావు గదా. మూడున్నర అయింది." కవ్వం పక్కన బెడుతూ గుర్తు చేసింది సీత.

శరత్ లేచాడు. ముసుగేసుకుని చదవటం ప్రారంభించాడు. తెల్లారితే హాఫ్ ఇయర్లీ ఇంగ్లీషు పరీక్ష.

" ఒన్స్ అపాన్ ఏ...ఒన్స్ అపాన్ ఏ...ఒన్స్"

"నానీ కాళ్ళు చాపు" అంటూ సీత తన చేతులకు పట్టిన వెన్నపూసను శరత్ మోకాళ్ళ నుంచి అరికాళ్ళదాకా పూసింది.

"ఛీఛీ వద్దంటే ఏందమ్మా. నువ్వెప్పుడూ ఇంతే " అంటూ శరత్ విసుక్కున్నాడు.

"ఒరే నీకు తెలియదు ఊరుకోరా, వెన్నరాసుకుంటే ఎంతో శ్రేష్టం. నీకేం తెలుసు,

(మిగతా 19వ పేజీలో)

కోకా - కొకాయిన్

కోకా మొక్క నుండి వచ్చేదే ఈ కొకాయిన్. ఈ తెల్లపొడి ఫుట్‌బాల్ ఆటను, సాహిత్యాన్నిచ్చిన లాటిన్ అమెరికా ప్రపంచానికిచ్చిన మూడవ బహుమతి. తక్కువ ఖరీదుతో పీల్చే మత్తు పదార్థం ఇది. ఒకప్పుడు మార్జువానా నాసిరకం అనీ, పేదోళ్ల వాడేదనే వారు. కొకాయిన్ ఉన్నత వర్గాల వారిదనే వారు. మార్జువానా ఇస్తున్న ఘాటైన మత్తుతో అది ఖరీదైపోయింది. దానితో ఎక్కువ మంది మందు భాయిలకు కొకాయిన్ అందుబాటు లోకొచ్చింది. ఒక్క పీల్పుడు పీల్చగానే శృంగారాధి నాయకుడై పోతారట. ప్రముఖ రచయిత షెర్లాక్‌హోమ్ దీన్ని బాగా పీల్చేవారుట.

కెటామెన్

ఇది 'యానిమల్ ట్రాన్విలైజర్' అని అంటారు. జంతుశక్తి లోకి మారుస్తుంది. మొదటిసారి ఈ డ్రగ్ వాడిన వారికి ఓ అద్భుతమైన అనుభూతిని కలిగిస్తుంది. నాడీ వ్యవస్థను చిక్కుముడులేస్తుంది. దానితో షాక్‌లకు, అపస్మారకాలకు చివరకు మరణానికి గురి చేస్తుంది.

ఆ హిప్ పబ్‌లో అతను మూడు పెద్ద కప్పుల ఓడ్కా ఆర్డరిచ్చాడు. తన జేబులోంచి తెల్లకాగితంలో చుట్టిన పొట్లాన్ని విప్పి టేబుల్‌పై పెట్టాడు. అందులోని తెల్లటిపొడిని నాలుగు లైన్లుగా చేశాడు. 100 డాలర్ల నోటుని సన్నటి గొట్టంలా చుట్టి దానితో ఆ నాలుగు లైన్ల తెల్లపొడి కొకైన్‌ను ముక్కుతో పీల్చేశాడు. బేరర్ తెచ్చిన ఓడ్కా తాగేశాడు. ఎవరో ఒకరు గుర్తు పట్టగా ఆ పబ్ అంతా మార్మోగి పోయింది. "అదుగో పాప్ గిటారిస్ట్ ఎక్సెల్ రోజెస్" అని కేరింతలు కొట్టారంతా. ఊగుతూ, తూగుతూ సగం స్పృహలో అందర్నీ విష్ చేస్తూ 'గన్స్ ఎన్ రోజెస్' ఆల్బమ్ సృష్టికర్త ఎక్సెల్ రోజ్ ఆ పబ్‌లోంచి బయటపడ్డాడు. రోజ్ ప్రస్తుతం డ్రగ్, మ్యూజిక్, స్టార్‌డమ్‌ల మిశ్రమ ఎక్స్టసీ బాధితుడు. గర్ల్‌ఫ్రెండ్ అనుకునే తన సహచరిణులను నిత్యం చితకబాదుతూ తన తప్పును కప్పిపుచ్చుకుంటున్నాడు. ఇంక అతడెక్కడికి చేరతాడో తెలియదు.

వివిధ రూపాల్లో మాదక ద్రవ్యాలు

ఎక్స్‌టసీ

గంటల కొద్దీ ఆనందడోలికల్లో ఓలలాడిస్తుంది. అంతసేపూ ఎంతో శక్తి ఉన్నట్లనిపించుతుంది. రాత్రంతా ఈ ప్రపంచంతో డాన్సు చేయగలరు. నకిలీ ఎక్స్‌టాసీలు మరణానికి దారితీస్తున్నాయి. ఇది మహా దాహానికి గురి చేస్తుంది. అతిగా నీళ్ళు తాగటంతో ఈ డ్రగ్ వికటించి చావుకి ద్వారం తెరుస్తుంది.



జిబిహెచ్/ రోహిప్‌నల్

పైశాచికత్వానికి లోను చేసే మత్తు పదార్థం ఇది. "డేట్-రేప్ డ్రగ్"గా దీనికింకో పేరు కూడా ఉంది. రేపిస్టుగా విజృంభించబోయే వారు తమకు బలయ్యే వారికి కొద్దిగా ఈ జి.బి.హెచ్‌ను తెలియకుండా ఒక డోస్ దేనిలోనైనా కలిపిస్తే... ఇక వాళ్ళకు తమకేం జరిగిందో ఒళ్ళు తెలియని మైకానికి గురవుతారు.

గురైన బాధితురాలు. ఆ మాటకారి మోహన్ ఖర్బందా అమెరికాలో చదువుకుంటున్న 'డేట్‌రేప్ డ్రగ్' బానిస. (ఆ మందు అసలు పేరు జి.బి.హెచ్/రోహిప్‌నల్)

ఈ సంఘటన సినిమా దృశ్యం కాదు. నిజ సంఘటన. ఇటువంటి దృశ్యాలు మన ఊళ్ళల్లో పాడుబడ్డ ఇంటి అరుగులపై చేరిన సాధువులు పీల్చే గంజాయి పొగలు, కార్పొరేట్ సంస్కృతి సెగలుగా మారాయని చెబుతున్నాయి. తాగుడు, గంజాయి వ్యసనాలను ఒకప్పుడు ఈ సమాజం అసహ్యించుకుంది. అసభ్యమైన పని అంది. గౌరవ ప్రదమైన వాళ్ళు చేయకూడని పని అంది. కానీ ఈ రోజున 'నాగరికత' 'ఫ్యాషన్' పేరిట తాగడం, మత్తుపదార్థాలు సేవించడం సమాజ జీవనంలో భాగం అయిపోయాయి. అంతర్జాతీయ ఆటగాళ్ళకు ఉత్ప్రేరకాలుగా ఈ డ్రగ్స్ తయారయ్యాయి. ధనికవర్గ మహిళలు, పురుషులకు అది ఒక హోదా గుర్తింపయింది. కొంతమంది ఉద్యోగ మహిళలు తమ స్వతంత్రతకు, వ్యక్తిత్వానికి సింబల్‌గా అనుకరిస్తున్నారు. కాలేజీల్లో యువతీ యువకులకు రహస్యంగా చేరుతున్నాయి. హైదరాబాద్, చెన్నయ్, కోల్‌కతా, బెంగుళూరు లాంటి మహానగరాల్లో వెలిసిన పబ్‌లు వెస్టన్ మ్యూజిక్‌తో పాటు ఈ డ్రగ్స్‌తో ఓలలాడుతున్నాయి. పై వర్గాల దారి ఇదైతే కింది వర్గాల దారి ఇంకోరకం. గంజాయి పొగను నలుగురో, ఐదుగురో కలిసి చైన్ స్మోకింగ్ చేస్తున్నారు. గంజాయి కాయలను నీళ్ళలో వేసి కాచిన ద్రవాన్ని తాగుతున్నారు. రైలు బోగీల్లో తమ చొక్కాలతో ఊడ్చి డబ్బులడుక్కునే పిల్లలు, ఇంక్ ఎరాజర్ కెమికల్ అయిన ఎరాజెక్స్‌ను గుడ్డలో పోసుకుని దాని ఘాటును పీల్చుతూ మత్తులో ఉంటున్నారు.

మొదట్లో ఎలా ఉంటుందో చూద్దాం అనిపిస్తుందిట. లేదా స్నేహితుల ప్రోద్బలంతో తీసుకోవటంగా మొదలవుతుందిట. ఆ తరువాత ఆ డ్రగ్స్‌కి బానిసై పోయేంతగా అలవాటు పడిపోతారు. ఈ డ్రగ్స్‌కి అలవాటు పడ్డవారి గుండె వేగంగా కొట్టుకుంటుంది. గుండెపోటు, రక్తపోటుకు గురవుతారు. నాడీ వ్యవస్థంతా ఈ ఉత్ప్రేరకాలకు అలవాటైపోతుంది. డ్రగ్స్ సేవించకపోతే శరీరమంతా కంపించి వూగిపోతుంటుంది. ఆస్తమా పేషెంట్లకు తాత్కాలిక ఉపశమనానికై కార్టిజోన్స్, స్టెరాయిడ్స్ ఔషధ రూపంలో వాడతారు. ఆ మోతాదులో వాడితేనే సైడ్ ఎఫెక్ట్‌గా కిడ్నీలు ఫెయిల్ అవుతున్నాయి. అలాంటిది ఏకంగా ఓ మత్తు పదార్థంగా తీసుకుంటున్న వారిపై ఇంకా ప్రమాద స్థాయిలో పని చేస్తుంది. కొకైన్, ఎల్.ఎస్.డీ, కెటామిన్ లాంటి ఇంజెక్షన్ డ్రగ్స్‌లను ఒకే సిరంజితో ఐదారుగురు వాడటం వల్ల ఎయిడ్స్, హెపటైటిస్-బి లాంటి వ్యాధులు చాలా వేగంగా వ్యాపిస్తాయి. అకాల వృద్ధాప్యం, అకాల మరణం, హఠాత్

మెంటల్ డిజార్డర్స్ సంభవిస్తున్నాయి. హార్ట్ ఎటాక్ నెంబర్‌వన్‌గా, కాన్సర్ నెంబర్ టూగా ఈ డ్రగ్స్ & ఆల్కహాలిజమ్ నెంబర్ త్రీ మృత్యువులుగా ప్రపంచం ముందుంది. శారీరక, మానసిక రుగ్మత ఇదైతే సామాజిక, సాంస్కృతిక పతనం దీనికి రెట్టింపు స్థాయిలో ఉంది. డ్రగ్స్ సేవించిన వాడు ఎలా ప్రవర్తిస్తాడో వాడికే తెలియదు. నేర ప్రవృత్తి అనూహ్యంగా పెరిగిపోతుంది. 'కెటామన్' ఏకంగా జంతుప్రవృత్తిలోకి మార్చేస్తుంది. "జి.బి.హెచ్/ రొహిపనల్" అనేది "డేటరేప్" డ్రగ్ అనే మారుపేరు మోస్తోంది. ఇది ఉపయోగించిన వారికి మోహతాపం విజృంభించి ఎలాంటి ఘాతుకానికైనా ప్రేరేపిస్తుంది. *వర్ణించలేనంతటి సాంస్కృతిక పతనం ఈ డ్రగ్స్ వల్ల* కలుగుతుంది.

ఇంతటి విలయ వికృతముఖం గల ఈ డ్రగ్స్‌కి జాతీయ, అంతర్జాతీయ మార్కెట్టుంది. దానివెనుక ఈ ప్రపంచాన్నే ఆర్థికంగా, రాజకీయంగా, సైనికంగా శాసించగల వాళ్ళున్నారు. ముక్కుతో ఓ పది-పదిహేను సార్లు పీల్చిపడేసేంత కొకైన్ పొడి ఒక గ్రాముంటుంది. ఒకే ఒక్క గ్రాము తెల్లపొడి ఖరీదు ఈ రోజు రేటుని బట్టి రు.3,000/-లు. మన రాష్ట్రంలోని హైదరాబాద్ నగర శివారుల్లోని జీడిమెట్లలో దుబాయికి చెందిన డ్రగ్స్ తయారీ కేంద్రం పట్టుబడింది. ఓ చిన్నగదిలో రెండుమూడు ప్యాకింగ్ మిషన్లతో తయారైన ఓ పెట్టెడు టాబిలెట్స్ లాంటి వాటి ఖరీదు 100 కోట్ల రూపాయలు. మన రాష్ట్రానికి ఖమ్మం, వరంగల్‌లు గంజాయి రవాణాకు కేంద్రాలు. అదే అంతర్జాతీయంగా చూస్తే కొలంబియాలోని కాలీ డ్రగ్ కార్టెల్ ప్రపంచానికే కేంద్రం. మల్టీ బిలియన్ డాలర్ల కొకైన్ వ్యాపారంతో అది ప్రపంచమంతా రవాణా చేస్తోంది. కొసావోలో కిలో 10,000 పౌండ్లుండే హిరాయిన్ బెల్‌గ్రాడ్‌లో 20,000 పౌండ్లు. బ్రిటీష్, ఇటలీ, స్విస్ మార్కెట్లలోకి వచ్చేసరికి 40,000 పౌండ్లకి పెంచేస్తున్నారు. యూరప్, నార్త్ అమెరికాలకు 40 శాతం హిరాయిన్ మత్తుమందు ఒక్క కొసావో మాత్రమే సప్లయ్ చేస్తోంది. దీనికి ఈర్ష్యపడే ఇతర దేశాల వ్యాపారస్తులు "కొసావో స్మగ్లర్లకొక స్వర్గం" అని అంటున్నారు. థాయిలాండ్‌లో మన దేశంలోని పంజాబు యువకులు ఇరవై ముగ్గురు డ్రగ్ మాఫియా నేరం కింద అరెస్టయ్యారు. పాకిస్తాన్, బంగ్లాదేశ్, శ్రీలంకలలో ఈ మాఫియా మత్తు పదార్థాల స్మగ్లింగ్ చేస్తోంది. ఈ పనిలో నెలకు రు.50 వేల వరకు జీతంగా పొందుతున్నారంటే ఈ మత్తు వ్యాపారం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. భారతదేశ ప్రభుత్వం లెక్కలు తీసిందో లేదో తెలియదు. ఈ డ్రగ్స్ మహమ్మారి నోటికి ఎంతమంది చిక్కారో అంకెల్లేవు. ఒక స్వచ్ఛంద సంస్థ చెబుతున్న దాని ప్రకారం ఈ డ్రగ్స్‌కి బానిసలైన వారిలో 18-30 సంవత్సరాల యువతీ యువకుల సంఖ్య 2002వ సంవత్సరంలో రెట్టింపవ్వడం ఆందోళన చెందాల్సిన విషయం అని మాత్రం తేల్చారు. భూతల స్వర్గం అమెరికాలో 1960లో కేవలం 69 వేల మంది మత్తుమందు బానిసలుండేవారు. ఈ రోజున ఒక్క న్యూయార్క్ సిటీలోనే 2.5 లక్షల మంది కొకైన్ మందు కొట్టేవాళ్ళున్నారు. 1980ల్లో 70 పౌన్ల కోక్ స్వాధీనం చేసుకోవటమే పెద్ద కేసు అని ఇంటర్‌పోల్ పోలీసులంటున్నారు. ఈనాడు 1.71 లక్షల కిలోల కొకైన్ పట్టుబడిందని మత్తు పదార్థాల అక్రమ రవాణా అధికార్లంటున్నారు. ఒక్క ఔన్సు మార్జువానా మత్తు మందు 20 డాలర్లుండేది. 1960 నాటికి 200 డాలర్లుగా పెంచేశారు. ప్రపంచ వ్యాప్తంగా ఏటా 40 వేల కోట్ల డాలర్ల (ఇరవై లక్షల కోట్ల రూపాయల) వ్యాపారం సాగుతోందని అంచనా.



మాదక ద్రవ్యాల అంతర్జాతీయ రవాణా


ఒంటెలపై రవాణా

ప్రపంచ మత్తుమందుల మార్కెట్ కేంద్రం కొలంబియా ఈ రోజు డ్రగ్ మాఫియాల అంతర్యుద్ధంతో మండిపోతోంది. అక్కడ డ్రగ్ వ్యాపారస్తులు కొలంబియా రాజకీయ వ్యవస్థను నిర్ణయించేంతటి శక్తివంతులు. ఆ వ్యాపారస్తుల వ్యాపార పోటీ వర్గాలుగా విడిపోయి అంతర్యుద్ధంగా మారిపోయిందంటే ప్రపంచమంతటా చాచుకున్న మాదకద్రవ్య విషపంజా ఎంతటి భయంకరమైందో తెలుస్తుంది. కొలంబియా అధ్యక్షుడు అల్వరో యురిబ్ అంతర్యుద్ధం బారినుండి తనను కాపాడమని అమెరికా అధ్యక్షుడు జార్జిబుష్‌కు మొరపెట్టుకుంటున్నాడు. ఈ డ్రగ్ రారాజుల పోటాపోటీలో తన నూతన పదవిని కాపాడుతాడనే గురుదక్షిణగా ఇరాక్‌పై అమెరికా దాడిని ముందస్తుగా సమర్థించాడు. అయితే ఒక సాకుతో ఇరాక్‌పై యుద్ధం లాగా మరో యుద్ధంలా కాక తన దేశంలో జరగబోతున్న అంతర్యుద్ధాన్ని ఆపే సహాయం చేయమని మాత్రమే కారుతున్నాడు.

ఈ విధంగా ఓ మనిషిని, ఓ జాతిని, ఓ సమాజాన్ని ఇంతగా లొంగదీసేది ఈ మాదక ద్రవ్యాలు. దీనివెనుక వ్యాపారం, ఆధిపత్యం, కుసంస్కృతీకరణ బరితెగించి ఉంటాయి.

ఒక దేశంలోని పాలకవర్గాలు ఆ దేశ యువతరం చైతన్యరహితంగా ఉండేందుకు ఈ మత్తు పదార్థాలను ఒక రాజకీయాస్త్రంగా ఉపయోగిస్తోంది. ఇది అర్థం అయితే ఒకనాటి జపాన్ సామ్రాజ్యవాదం చైనాలో మత్తుమందు యుద్ధం ఎందుకు ప్రయోగించిందో అర్థం అవుతుంది. అలాగే ఈనాటి అమెరికా సామ్రాజ్యవాదం తీరు అర్థం అవుతుంది. హిజ్బుల్లా, తాలిబన్, ఆల్-ఖయిదాలాంటి తీవ్రవాద సంస్థలు తమ ఆయుధాలకు పెట్టుబడి కోసం కూడా ఈ మత్తు పదార్థాలకు చెందిన పంటలనూ, తయారీని, ఉత్పత్తిని, రవాణా లాంటివి చేసి తమకు నిధులు ఏర్పాటు చేసుకుంటున్నాయి.

జూన్ 25వ తేదీ "మాదక ద్రవాల సేవనం - రవాణా వ్యతిరేక అంతర్జాతీయ దినం". సారా, బ్రాందీలపై వచ్చే ఆదాయంతో ప్రభుత్వాలు నడపడం చూశాం. అలాగే ప్రపంచంలోని సామ్రాజ్యవాద వ్యవస్థలు తన మనుగడ, అస్థిత్వం ఈ డ్రగ్స్ వ్యాపారంలో, డ్రగ్స్ వ్యవస్థ విజృంభనలోనూ సాగిస్తోంది. అలాంటప్పుడు ఈ అంతర్జాతీయ దినోత్సవాలను ఆయా పాలకవర్గాలు చిత్తశుద్ధితో పాటించలేవు. దాని బారిన పడినవారు, వారి కుటుంబ సభ్యులు, ప్రజానీకం మాదక ద్రవ్యాల నిర్మూలనవైపు సాగే దీక్షతో ఆ దినాన్ని పాటిస్తారు. ★

హైటెక్ డ్రగ్ సిటీ

హైటెక్‌సిటీగా పేరుపొందిన హైదరాబాద్ మాదకద్రవ్యాలకు నిలయంగా మారుతుండటం ఆందోళన కలిగిస్తోంది. భారత్‌లో తొలిసారిగా ఇటీవల ఇక్కడ వంద కోట్ల రూపాయల విలువైన మాదకద్రవ్యాలను పట్టుకున్నారు. మెథాక్యులస్, అంఫెటామైన్, ఎక్స్టసీ అనే మూడు రకాల మత్తు మందుల్ని ఒక ఇంట్లో గుట్టుచప్పుడు కాకుండా ఉత్పత్తి చేస్తున్నారు. ఇందులో రెండు రకాల డగ్స్ చాలా ప్రమాదకరమైని. ఎం.డి.ఎం.ఎ. టాబ్లెట్ వ్యక్తి శరీరంలోకి ప్రవేశించిన కొద్ది క్షణాల్లోనే అనూహ్యమైన మార్పులొస్తాయి. ఎక్స్టసీ మాత్రలు థాయిలాండ్, మలేసియాల్లో వాడతారు. ఇవి వేసుకున్న వ్యక్తి గాలిలో తేలిపోతున్న అనుభవానికి గురవుతారు. వీటిని పబ్‌ల్లో బార్లలో ఎడతెరిపి లేకుండా డాన్సులు చేసే యువత వాడుతున్నారు. వీటిని ఎక్కువకాలం వాడితే చాలా అనర్థాలకు గురవుతారు.

ప్రేమల మార్కెటింగ్

డాక్టర్ ముదిగంటి సుజాతారెడ్డి

"పదహారేళ్ళ ప్రాయంలో నాకొక గర్ల్‌ఫ్రెండ్ కావాలి..." అని సినిమా పాట గట్టిగా మోగుతున్నది. పాట బీట్‌తో హుషారు పుట్టించేదిగా వుంది. ఆ పాట ముఖ్యంగా 'యూత్' ఈనాటి నవయువతను ఆకట్టుకునేట్లుగా వుంది. వాళ్ళ మనోభావాలను ప్రకటిస్తూ వాళ్ళను పిచ్చివాళ్ళుగా చేసేట్లుగా వుంది. వాల్యూమ్ పెద్దదిగా చేశారు. ఇక ఆ పాట మరింత జోరుగా వినిపిస్తున్నది. పాడేవాళ్ళు బాగా పాడారు. బీట్‌బాగుంది. కానీ... పాటలోని మాటలు వాటి అర్థాలే నాకు అగమ్యగోచరంగా వున్నాయి. పదహారేళ్ళ వయస్సులోనే గర్ల్‌ఫ్రెండ్ కావాలని ఆకాంక్షించటం అనే భావం యువతను పెడతోవను పట్టించేదిగా వుందేమోననిపించింది నాకు. పదహారేళ్ళకే గర్ల్‌ఫ్రెండ్ కావాల్సివస్తుందా? ఆ లేత వయస్సులో ఆపోజిట్ సెక్స్ గురించి ఆసక్తి కలుగుతుంది. దాన్ని ఆసరాగా తీసుకొని ఇటువంటి పాటలు రాసి సినిమాలు తీసి వ్యాపారం చేసుకోవటం ఎంతవరకు సమంజసమని ఆలోచిస్తున్నాన్నేను. ఆలోచనలతో సతమతమవుతున్నాను. ఇంతలో లలిత విజయతో కలిసి ఊడిపడింది. వెంట విజయ కూతురు రమ్య కూడా వుంది.

"ఏమే అంత ఆలోచనల్లో వున్నావు. మేం వచ్చింది కూడా గమనించినట్లు లేదు" అంది లలిత.

"కూర్చోండి. మీరేం కొత్తవాళ్ళు కాదు గదా గమనించి మర్యాదలు చేయడానికి. సరే!- రండికూర్చోండి" అన్నాన్నేను చిరునవ్వుతో.

వాళ్ళు కూర్చున్న తర్వాత నేను ఆలోచించే విషయం వాళ్ళకు చెప్పాను.

"నిజమేనే సుశ్శీ! ఇప్పుడు వచ్చే సినిమాల్లో అన్నిటిలో యూత్ ప్రేమలే వుంటున్నాయి. ఆ ప్రేమలు యూత్‌ను ముఖ్యంగా 'అడాల్‌సెంట్' అంటే కౌమార దశలో వుండే పిల్లల మనస్సులను పాడుచేస్తున్నాయి. ఇటు పసితనానికి అటు యవ్వనానికి మధ్య ఊగిసలాడే కౌమారదశలో పిల్లలు అటువంటి ప్రేమ సినిమాలను చూసి వాస్తవిక జీవితాన్ని, సమస్యలను చదువులను ఆఖరికి తల్లిదండ్రులను, కుటుంబాలను మరచిపోయి ప్రేమ మత్తులో ఇరుక్కుంటున్నారు" అంది లలిత.

"అంతేకాదండి సుశీల గారు! ప్రేమ ఫలించలేదని ఆత్మహత్యలు కూడా చేసుకుంటున్నారు. తల్లిదండ్రులను దుఃఖ సముద్రంలో ముంచిపోతున్నారు" అంది విజయ.

"విజయా! నన్ను సుశీలగారు అని మర్యాదగా పిలవక్కర్లేదు. మనం స్నేహితులం సుశీల, సుశ్శీ అనండి" అన్నాన్నేను నవ్వుతూ.

"సరే సుశ్శీ!..." నవ్వింది విజయ. మళ్ళా చెప్పటం మొదలుపెట్టింది.

"మా ఇంటి దగ్గర మెడిసిన్ చదివే అమ్మాయి చదువు మధ్యలోనే ఆపేసి ఇంటర్ ఫెయిలైన అబ్బాయి ప్రేమలో పడింది. తండ్రి బోలెడు ఫీజుకట్టి ఆ అమ్మాయిని మెడిసిన్‌లో చేర్పించాడు. కూతురు డాక్టర్ కావాలని అతని కోరిక. కాని ఏమైందో తెలియదు! బాగా చదివే ఆ అమ్మాయి చదువు ఆపేసి ప్రేమలో పడింది. తల్లిదండ్రులు అమ్మాయిని చదువు పూర్తి చేసి ఆ అబ్బాయినే పెళ్ళాడుదువుగాని అని చెప్పినా మొండికేసింది. మేమే పెండ్లి జరిపిస్తాం అని అన్నా వినలేదు. ఆ అబ్బాయి చదువుకున్నవాడు కాదే అని తల్లిదండ్రుల బాధ. ఆ అమ్మాయి ఎవర్నీ లెక్కచేయకుండా ఆ అబ్బాయిని పెండ్లి చేసుకుంది. తర్వాత తెలిసింది ఏమంటే ఈ అమ్మాయి ఆస్తిమీద కన్నేసి ఆ అబ్బాయి ప్రేమనాటకమాడాడని! ఆ విధంగా పెద్దల మాట వినక మోసపోయింది. తల్లిదండ్రుల అండదండలున్నాయి కాబట్టి ఆ అమ్మాయి మోసం నుంచి తప్పించుకుంది. తేరుకుంది. ఇదంతా ఈనాటి యువత భఫిష్యత్తును గురించి ఆలోచనల్లేని ప్రేమల్లో పడిపోయి హత్యలు, ఆత్మహత్యల పాలవుతున్నారు" అంది విజయ.

"అదేనే సుశ్శీ! ఇన్నాళ్ళూ సినిమావాళ్ళు ఆడవాళ్ళను ఏడిపించే కరిగించే సినిమాలు తీసి వ్యాపారం చేసుకున్నారు. ఎప్పుడైతే ఆడవాళ్ళు టీవీ సీరియళ్ళకు అతుక్కుపోయి సినిమాలకు రావటం లేదో నిర్మాతలు నిరాశతో యువత మీద పడ్డారు. వాళ్ళనాకర్షించి సినిమా హాళ్ళకు రప్పించటానికి టీనేజ్ హీరో హీరోయిన్లను పెట్టి పాటలు, డ్యాన్సులు, ప్రేమకథలు రకరకాలుగా అల్లి విడుదల చేస్తున్నారు. ఆ మాయాజాలంలో నవయువత చిక్కుకొని జీవితమంటే ఒక ఊహాలోకాన్ని సృష్టించుకుంటున్నారు. అసలు ప్రపంచాన్ని, వాస్తవికతను తెలుసుకొని గ్రహించే స్థితిలో లేరు. ఆ సినిమాల ప్రభావంతో ప్రేమ నేరాలు, హత్యలు, ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. చివరకు తల్లిదండ్రులు పిల్లల్ని ఏమైనా అంటే ఏం చేసుకుంటారో అని హడలెత్తిపోతున్నారు" అంది లలిత.

"సరే! యువతలో అందరూ అట్లానే వున్నారని చెప్పలేం. కాని సినిమాలో ప్రేమ వేషాలతో డాన్సులు, పాటలతో చాలా మంది ప్రభావితం కావటం కన్పిస్తూనే వుంది. యూత్‌ను లక్ష్యంగా చేసుకుని తీసే సినిమాలు యూత్ ఆదరించటం వల్లనే విజయవంతమవుతున్నాయి మరి! ఆ లాభాలను చూసుకొని మరిన్ని వెర్రి మొర్రివేషాలున్న సినిమాలను తీసి నిర్మాతలు విడుదల చేస్తున్నారు. ప్రచారం హోరుతో సినిమాలు ఆడాలని పోటీలు పడుతున్నారు. అందుకే టీవీలు తెరిచినా ఈ సినిమాల ఉదంతాలే! వేరే జ్ఞానం విజ్ఞానం కలిగించే ప్రోగ్రాంలే వుండటం లేదు. అంతా సినిమాల మయం అయిపోతున్న జన జీవితం!" అన్నాన్నేను అసంతృప్తిని వ్యక్తం చేస్తూ. మేమంతా సీరియస్‌గా కూర్చున్నాం మా ఆలోచనలతో.

"అమ్మా సినిమాకు పోదామె! సినిమాకు తీసుకెళ్తానని ప్రామిస్ చేశావు కదా! పద పోదాం!".అంది నాలుగేండ్ల రమ్య తల్లి విజయపైట కొంగు గుంజుతూ. అందరి ముఖాల మీద చిరునవ్వు వెలిసింది.

"పద! ఈ రోజు సినిమాకు తీసుకుపోకపోతే నన్ను బతకనియ్యదు ఇది!" నవ్వుతూ లేచింది విజయ. ★



గత్తం వెంకటేశ్వరరావు



భలే బుడుగు

పిల్లలకు రంగనాథం మాస్టారంటే చచ్చే హడల్! ఆయన కొట్టడు. తిట్టడు. కానీ కోపమొచ్చినప్పుడల్లా బుగ్గలు మెలిపెడతాడు. అప్పుడు పిల్లల బుగ్గలు ఎర్రగా కందడమో, బూరెల్లా ఉబ్బడమో జరుగుతుంటాయి. అందుకనే పిల్లలు రంగనాథంగారు ఇచ్చిన హోంవర్క్ చకచకా చేసేస్తారు. చెప్పిన పాఠం గడగడా చదివేస్తారు. ఆయన క్లాసుకు వస్తున్నారంటేనే పిల్లలు వణికిపోతారు.

రెండో తరగతిలో సందీప్ అనే పిల్లవాడు వున్నాడు. వాడి బుగ్గలు రంగనాథంగారి చేతిలో చాలాసార్లు కందిపోయాయి. వాచిపోయాయి. వాడు అందుకే ఆయన చెప్పింది తు.చ. తప్పకుండా పాటిస్తాడు.

ఒకరోజు సందీప్‌వాళ్ల ఇంటికి మేనమామ ప్రభాకర్ వచ్చాడు. అతడు గోదావరిఖనిలో డాక్టర్‌గా చేస్తున్నాడు. రాకరాక వచ్చిన మేనమామతో కబుర్లు చెప్తూ, ఆటలాడుతూ కాలక్షేపం చేశాడు సందీప్. బడికి వెళ్లేముందు గుర్తొచ్చింది హోంవర్క్ విషయం. అంతే...సందీప్‌కి ఏడుపు వచ్చింది. స్కూలుకి వెళ్లనని మారాం చేశాడు.

"సందీప్! స్కూలుకెందుకెళ్లవు కన్నా?!" అడిగాడు మేనమామ ప్రభాకర్.

"ఎందుకేంటి? హోంవర్క్ చేయలేదు. ఇవాళ మా మాస్టారు నా బుగ్గలు మెలివేస్తాడు. బాబోయ్! ఆ నొప్పి నేను తట్టుకోలేను..." దిగాలుగా చెప్పాడు సందీప్.

"మరి హోంవర్క్ ఎందుకు చేయలేదు?" అడిగాడు మేనమామ.

"సరేలే! నిన్ను చూసేసరికి అన్నీ మర్చిపోయి గంతేశాను. ఆ మాస్టారు నా బుగ్గలు మెలేస్తారు మామయ్యా. నేను బడికిపోను..." కచ్చితంగా చెప్పాడు సందీప్.

"అయితే నీకు ఒక ఉపాయం చెప్తాను. నీ బుగ్గలకు ఏ ఇబ్బందీ రాదు. బడికి వెళ్తావుగా..." అంటూ చెవిలో రహస్యంగా ఏదో చెప్పాడు ప్రభాకర్. క్షణంలో రెడీ అయిపోయి, స్కూలుకి పరుగు తీశాడు సందీప్.

రంగనాథం మాస్టారు హోంవర్క్ చేయని వాళ్లని నిలబెట్టి వరుసగా బుగ్గలు మెలిపెట్టసాగారు. సందీప్ దగ్గరకు వచ్చి బుగ్గలు మెలిపెట్టబోయారు. పాపం! పంతులుగారి వేళ్లు జారిపోతున్నాయిగానీ పట్టు చిక్కటం లేదు. సందీప్ ముసిముసిగా నవ్వుకుంటున్నాడు.

"ఏరా సందీప్! ఏమిట్రా బుగ్గలకు రాసుకొచ్చావ్?" అడిగారు రంగనాథంగారు.

"ఆముదం రాసుకుంటే బుగ్గలు నిగనిగలాడుతూ ముద్దొస్తాయని మామయ్య చెబితేను...." నసిగాడు సందీప్.

"ఓరి పిడుగా! నీ తెలివి చదువులో చూపించు. బుడుగు చేష్టలు చేయకు.." అన్నారు రంగనాథంగారు.

"బుడుగు అంటే ఎవరండీ?" అడిగారు పిల్లలు.

"ఇదుగో! వీడే బుడుగు. ఈ బుడుగు సంగతి హెడ్‌మాస్టారుకు చెప్తాను" అంటూ కోపంగా బయటికెళ్లారు మాస్టారు.

వెంటనే హెడ్మాస్టారు కుటుంబరావుకు జరిగింది చెప్పారు. ఆయనకు నవ్వాగలేదు. అయినా సందీప్‌కు కబురు చేశాడు. వాడు వెళ్లి హెడ్మాస్టారి ముందు చేతులు కట్టుకుని నిలబడ్డాడు.

"ఇడుగో... వీడేనండీ... బుడుగు... బుగ్గలకు ఆముదం రాసుకొచ్చాడు" అన్నారు రంగనాథం మాస్టారు.

"ఏరా బుడుగూ! నీ అల్లరి ఎక్కువైపోతోంది. బుగ్గలకు ఆముదం ఎందుకు రాసుకొచ్చావ్?" అడిగారు హెడ్మాస్టారు.

"ఈ పంతులుగారు బుగ్గలు తెగ మెలివేస్తున్నారు సార్! బుగ్గలు నొప్పి పుడుతుంటే... ఆముదం రాసుకుంటే తగ్గుతుందని మా డాక్టరు మామయ్య చెప్పారు. అందుకే రాశాను. అలా రాయకూడదా సార్?" అమాయకంగా అడిగాడు సందీప్.

కొద్దిరోజల క్రితమే యాక్సిడెంట్‌లో గాయపడిన హెడ్మాస్టరుగారికి కోపానికి బదులు నవ్వురాసాగింది.

"సరే! పోరా బుడుగు.." అని సందీప్‌ని పంపించేశారు.

"రంగనాథం మాస్టారూ! ఇకనుండి పిల్లల బుగ్గలు మెలి తిప్పకండి. బుడుగులు పుట్టుకొస్తారు. మొత్తానికి మీరు భలే బుడుగుని తయారుచేశారు" అంటూ మాస్టార్ని సున్నితంగా మందలించారు.

రంగనాథం మాస్టారు తల వంచుకొని వెళ్లిపోయారు. అప్పటి నుండి ఆయన పిల్లల బుగ్గలు మెలిపెట్టడం మానేశారు. పిల్లలు సంతోషంతో గంతులు వేశారు. వాళ్ల బుగ్గలు నలగనందుకు ఆనందించారు. సందీప్‌ని మాత్రం 'భలే బుడుగు' అని పిలవసాగారు.



చిన్నారి చిత్రకారులు



ఎం.రత్నకుమారి,
4వ తరగతి,
విజేత పబ్లిక్ స్కూల్,
కుంచనపల్లి.



డి. మనోహరి,
9వ తరగతి,
నారణిపాడు, కృష్ణా



చందు రమాశ్రీ, మేకల భార్గవ్,
7వ తరగతి, నవోదయ ట్యుటోరియల్స్, మంచాల.

వై. గణేష్, 10వ తరగతి,
జెడ్‌పిహెచ్ స్కూల్,
విజయవాడ.

ఎవరబ్బా!?

నేస్తాలూ... ఇవాళ మీకోసం చాలా చాలా అరుదైన బొమ్మన
తీసుకొచ్చాం. కావాలంటే పరిశీలనగా చూడండి. ఈ బొమ్మలో మీక
ఏం కనిపిస్తోంది? వెంటనే చెప్పాలి? 'ఆ...ఏముందండీ! మీరు చెప్పినం
గొప్పగా ఏం లేదే! చెట్లు, కొండలు, నది... వాటిని తీరిగ్గా నిలబ
చూస్తున్న ఇద్దరు మనుషులు' అంటున్నారు కొందరు చిన్నారులు. స
మేం ఒక క్లూ ఇస్తాం. దాని ప్రకారం చూస్తే ఆశ్చర్యపోతారు. బొమ
కుడివైపు నుంచి అంటే పెద్ద చెట్టు కిందనుంచి నది, కొండలు, అ
కలుపుతూ ఒక్కసారి చూడండి. ఏం కనిపించింది? ఒక బుజ్జి పా
తన చిట్టి కాళ్లు, బుల్లి చేతులు పైకెత్తి పండుకుని కనిపిస్తుంది. అవున
ఏంటి? అలా నోరు తెరచి చూస్తుండిపోయారు. మరందుకే ఇది 'చా
చాలా అరుదైన బొమ్మ' అని ముందే చెప్పింది. మరి
వచ్చే వారం మరో బొమ్మతో మీ ముందుంటామే!

మ్యాజిక్ మ్యాజిక్

చుక్కలు కలిపితే....!

పదో తరగతి దాకా వుంటే బావుండేది

మాది నల్గొండలోని గవర్నమెంట్ యు.పి.ఎస్ పాఠశాల. అది ఎంతో అందంగా, చాలా పెద్దగా వుంటుంది. మా స్కూల్లో గ్రౌండ్ వుంది. మొక్కలున్నాయి. అన్ని సౌకర్యాలూ వున్నాయి. మా మాస్టార్లు ఎంచక్కా బొమ్మలతో, వస్తువులతో ప్రయోగాలు చేయిస్తారు. అంతేకాదు. మాకు చాలామంది మాస్టార్లు వున్నారు. ఒక్కోసారి మా స్కూల్ కూడా ప్రయివేట్ స్కూల్ అయితే బావుండు.... అనిపిస్తుంది. ఎందుకంటే... మా స్కూల్లో ఎంతమందికి ఎక్కువ మార్కులు వచ్చినా మా స్కూలు పేరు ఒక్కసారి కూడా పేపర్లో రాలేదు. అదే ప్రయివేట్ స్కూల్ అయితే ఎంచక్కా పేపరులో స్కూలు పేరు ఎక్కిస్తారు. మళ్లీ మా స్కూల్‌లో ఏడవ తరగతి వరకే వుంది. 10వ తరగతి వరకు వుంటే బావుండేది.

జె.ప్రసన్న, 8వ తరగతి, నల్లగొండ.

నేస్తాలూ... మరి మీ స్కూలు ఎలా వుంటుంది? ఇంకా మీ బడిలో ఏం వుంటే బావుంటుందనుకుంటున్నారు? పూర్తి అడ్రస్‌తో కార్డుమీద రాసి పంపండి. ప్రచురిస్తాం. మా చిరునామా: బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాదు.

చేపలు పట్టేది ఎందరు?

ఈ వారం చిక్కు ప్రశ్న ఏంటా? అని ఆలోచిస్తున్నట్టున్నారే. ఆశ...దోశ...అప్పడం... అంత తొందరగా చెప్పేస్తామా ఏంటి? ఒకటి రెండు కుశల ప్రశ్నలు వేసి అప్పుడు ...తీరిగ్గా అడుగుతాం. ఊ... ఇప్పడు చెప్పండి. అంతా స్కూళ్లకు వెళుతున్నారా? పుస్తకాలన్నీ కొనుక్కున్నారా? ఏంటీ...కొనడం... వాటికి అట్టలు వేయడం కూడా అయిపోయిందా! వెరీ గుడ్. ఇంతే ఉత్సాహంగా చదవాలి మరి.

చిక్కుప్రశ్న

ఇంతకీ చిక్కు ప్రశ్న ఏంటంటే... జాగ్రత్తగా చదివితేనే జవాబు చెప్పగలుగుతారు. ప్రశ్న ఏంటంటే... ఇద్దరు తల్లులు, ఇద్దరు కూతుళ్లు చేపలు పట్టడానికి వెళ్లారు. వాళ్లు ఎంతో కష్టపడి ఒక పెద్ద చేపను, ఒక చిన్న చేపను, ఒక లొడ్డాం బజ్జీ చేపను పట్టుకున్నారు. అంటే మూడు చేపలను పట్టుకున్నారన్నమాట. కానీ... వాళ్లు ఒక్కొక్కరు ఒక్కో చేపను ఇంటికి తీసుకెళ్లాలి. ఎలా....?

సరైన సమాధానం ఏంటో కనిపెట్టండి. తెలీకపోతే మాత్రం మేమే చెప్పేస్తాం. అదీ ఏడు రోజుల తర్వాత. స...రే...నా..!

అర్థమెటిక్ పుస్తకం విచారానికి కారణం ఏంటంటే...!

మరేం లేదు... పాపం అర్థమెటిక్ పుస్తకం గారికి బోలెడన్ని సమస్యలు వున్నాయంట. 'అవన్నీ ఎప్పుడు తీరతాయి? ఎవరు తీరుస్తారు?' అని బాధపడుతున్నారు. నిజమే కదా. లెక్కల పుస్తకానికే కదా సమస్యలు వుండేది!

ఇద్దరు వర్తకులు

జరావతి అనే పట్టణంలో సుదర్శనగుప్తుడు, నందిగుప్తుడు అనే ఇద్దరు వర్తకులు వున్నారు. వారు ఎంతో స్నేహంగా వుండేవారు. ఆ ఇద్దరూ అనేక పట్టణాలలో వ్యాపారం చేసి ధనం సంపాదించి కొన్నాళ్ల తర్వాత తమ పట్టణ సమీపానికి వచ్చారు. అప్పుడు నందిగుప్తుడికి ఓ ఆలోచన వచ్చింది. "మిత్రమా సుదర్శనా! మనం పట్టపగలు ఇంత ధనంతో వెళ్లడం మంచిదికాదు. మన పట్టణంలో అనేక మంది అసూయాపరులున్నారు. కనుక మన ధనాన్ని ఇక్కడెక్కడైనా దాచి పెడదాం. తర్వాత ఎప్పుడైనా వచ్చి తీసుకువెళదాం" అన్నాడు నందిగుప్తుడు. ఆ సలహా నచ్చిన సుదర్శనగుప్తుడు, "అలాగే చేద్దాం" అన్నాడు.

తర్వాత ఇద్దరూ తమ దగ్గరున్న ధనాన్ని ఒక బిందెలో భద్రపరిచారు. ఆ బిందెను ఒక మర్రి చెట్టు కింద గొయ్యి తీసి, ఆ గోతిలో పాతిపెట్టారు. తర్వాత ఇద్దరూ ఇళ్లకు వెళ్లిపోయారు. కానీ నందిగుప్తునికి ఆ ధనం అంతా తానే పొందాలన్న దురాశ కలిగింది. ఒక రోజు రాత్రి ఊరి బయట ధనం దాచి వుంచిన మర్రిచెట్టు దగ్గరకు వెళ్లి ఎవరూ చూడకుండా ఆ చెట్టు కింద దాచివుంచిన బిందెను తీశాడు. తర్వాత గోతిని ఎప్పటిలా పూడ్చి ధనం వున్న బిందెను ఎత్తుకుపోయాడు. కాని కొన్ని రోజుల తర్వాత నందిగుప్తుడు ఏమీ ఎరగని వాడిలా సుదర్శనగుప్తుని కలిసి... "మిత్రమా! మనం వ్యాపారంలో నష్టపోయి తిరిగి వచ్చామని జనం అనుకుంటున్నారు. మనకు ఇక దొంగల భయం లేదు. ఈరోజే మనం దాచుకున్న ధనాన్ని తెచ్చుకుందాం" అన్నాడు నందిగుప్తుడు.

ఇద్దరూ వెళ్లి గొయ్యి తవ్వారు. ఎంత తవ్వినా బిందె కనిపించలేదు. "ఇక్కడ మనం దాచిన బిందె ఏమయ్యింది? ఎవ్వడో దొంగిలించి వుంటావు" అన్నాడు నందిగుప్తుడు కోపం నటిస్తూ.

"మిత్రమా! అన్యాయంగా నాకు దొంగతనం అంటగడ్తున్నావు. నిజం చెప్తున్నాను. నేను బిందెను దొంగిలించలేదు" అన్నాడు సుదర్శనగుప్తుడు. పైగా అతను మంచిగా మాట్లాడిన కొద్దీ నందిగుప్తుడు రెచ్చిపోయాడు. "మర్యాదగా ఆ ధనంలో నా భాగం నాకు ఇవ్వకపోతే రాజుగారికి ఫిర్యాదు చేస్తాను" అన్నాడు నందిగుప్తుడు.

"నందిగుప్తా! నిజం చెప్పినా నమ్మకపోతే నేనేం చెయ్యగలను? నీకు తోచినట్లే కానివ్వు. ధర్మం జయించకపోదు" అన్నాడు సుదర్శనగుప్తుడు. నందిగుప్తుడు వెంటనే రాజ దర్బారుకు వెళ్లి సుదర్శనగుప్తుడి మీద ఫిర్యాదు చేశాడు. రాజుగారు సుదర్శనగుప్తుని పిలిపించారు.

"మహారాజా! మేం బిందెలో ధనాన్ని వుంచి చెట్టు కింద దాచిన మాట నిజం. కానీ ఆ బిందె అక్కడ నుండి ఎలా మాయమైందో నాకు తెలీదు" అన్నాడు సుదర్శనగుప్తుడు.

"ఆ ధనాన్ని సుదర్శనగుప్తుడే దొంగిలించాడనటానికి సాక్ష్యం ఏదైనా వుందా?" అని మహారాజుగారు నందిగుప్తుణ్ణి అడిగారు. "ఆ మర్రిచెట్టే సాక్ష్యం ప్రభూ! సుదర్శనగుప్తుడు ఆ బిందెను అపహరించాడని ఆ చెట్టే సాక్ష్యం ఇవ్వగలదు" అన్నాడు నందిగుప్తుడు.

అతని మాటలు విని మహారాజు ఆశ్చర్యపడి "చెట్టు సాక్ష్యం విన్నాక తీర్పుచెబుతాను" అన్నాడు. నందిగుప్తుడు ఇంటికి వెళ్లాడు. తండ్రిని పిలిచి రాజు సమక్షంలో జరిగినదంతా చెప్పాడు. "నాన్నా! చేజిక్కిన ధనాన్ని పరులపాలు చేయడమెందుకు? కులం, గుణం, రూపం ఏవీ లేనివాడైనా ధనవంతుడైతే చాలు. అతన్ని లోకులు గొప్పవాడంటారు. నేను చెప్పినట్టు చేస్తే ఆ ధనమంతా సొంతం అవుతుంది. అందరం ఎంతో సుఖంగా బతకవచ్చు. నువ్వు ఈ రాత్రి వెళ్లి చెట్టు తొర్రలో రహస్యంగా దాక్కుని కూర్చో. రేపు రాజుగారు వచ్చినప్పుడు సుదర్శనగుప్తుడే ధనాన్ని దొంగిలించాడని చెప్పు" అన్నాడు నందిగుప్తుడు

కొడుకు దుర్బుద్ధి చూసి తండ్రికి కోపం వచ్చింది. "నీకు చెడుకాలం దాపురించింది. చెడే కాలానికి చెడు బుద్ధులు పుడతాయి. ఉపాయాన్ని ఆలోచించేటప్పుడు వచ్చే అపాయాన్ని కూడా గమనించాలి. లేకపోతే పామును చంపబోయి తాను కూడా నష్టపోయిన కొంగ గతి పడుతుంది. ఆ కథ చెప్తాను విను" అంటూ చెప్పసాగాడు.

బెంగుళూరు ఎయిర్‌పోర్టు హడావుడిగా వుంది.

విమానం వచ్చే సమయం కావడంతో మైక్‌లోంచి ఎనౌన్స్‌మెంట్ వచ్చింది. బంధువుల కోసం వచ్చిన వారు... లాంజ్‌లో విశ్రాంతి తీసుకుంటున్న వారు అలెర్ట్ అయ్యారు.

ఆకాశంలో చిన్న శబ్దంగా మొదలై విమానం వచ్చింది.

రన్‌వేపై ఆగిన విమానంలోంచి ఒక్కొక్కరే దిగుతున్నారు.

యాంత్రికంగా చెకప్‌లు జరుగుతున్నాయి. పూర్తయిన వారు తమ లగేజీలను తీసుకుని బైటికి వస్తున్నారు.

సాధారణంగా విమానాల్లో ప్రయాణించే వారంతా పై తరగతికి చెందిన వారై ఉంటారు. అందుకే వచ్చే వారి కోసం అందమైన కార్లు ఎయిర్‌పోర్టు పార్కింగ్‌లో సిద్ధంగా వున్నాయి.

మూడుముళ్ళు

పొత్తూరి రాజేంద్ర ప్రసాద్ వర్మ

చివరగా దిగింది ఒక జంట. ఇద్దరి వయసు పాతికేళ్ళకు మించి ఉండదు. వచ్చని ఛాయతో మిలమిల మెరిసిపోతున్నారు. అమ్మాయి జీన్‌ఫ్యాంటు తొడుక్కుంది. అబ్బాయి కూడా అదే స్థితిలో టక్ చేసుకుని వున్నాడు. ఇద్దరి చేతుల్లోనూ రెండు బ్యాగులున్నాయి. అమ్మాయి వీపుకు మరో బరువైన సంచి తగిలించి ఉంది. అబ్బాయి చక్రాల సూటుకేసును తోసుకుని వస్తున్నాడు.

చెకింగ్ పాయింటు వద్ద ఆగారు.

"రష్యన్సా!" అధికారి వారి పాసుపోర్టులను పరిశీలిస్తూ ప్రశ్నించాడు.

"యా..." అన్నాడు ఆ అబ్బాయి.

"నా పేరు అలెగ్జాండ్రా... ఇతను డ్యానిస్... నా ఫ్రెండ్... ఇద్దరం టూరిస్టులమే... ఇండియా చూడాలని వచ్చాం... చాలా ప్రాంతాలు చూశాం....బెంగుళూరు చూడాలి.." ఆ అమ్మాయి చొరవగా చెప్పింది.

ఆ అధికారి రషీద్ చిన్నగా నవ్వాడు.

తర్వాత. పూర్తి చేయవలసిన లాంఛనాలన్నీ పూర్తి చేసి వారికి అనుమతిని ఇచ్చాడు. ఇద్దరు ఉత్సాహంగా ముందుకు కదిలారు.

"దేశం కాని దేశంలో పెళ్ళికాని ఇద్దరు యువతీ యువకులు కలిసి టూరిస్టు కేంద్రాలను చూడటం... గొప్ప విషయం... ఈ సంప్రదాయం మన ఇండియాలో ఎప్పుడైనా వస్తుందా?" రషీద్ పక్కనున్న జూనియర్ ఆఫీసర్స్‌ని అడిగాడు.

"మనం బతికి ఉండగా అటువంటి సంప్రదాయం రాకపోవచ్చు.... వివాహం అంటే ఇద్దరు వ్యక్తుల్ని కట్టిపడవేసే బంధనమనే వారు భావిస్తారు. అందుకే స్వేచ్ఛగా తిరగాలనే కోరుకుంటారు..." అతను జవాబిచ్చాడు.

"ఏమో జంట మాత్రం మేడ్‌ఫర్ ఈచ్ అదర్‌లా వున్నారు..." రషీద్ కితాబు ఇచ్చి తన పనిలో తాను మునిగిపోయాడు.

అవును ఆ రష్యన్ యువజంట 'మేడ్ ఫర్ ఈచ్ అదర్' సామెతకు సరైన అర్థాన్ని చూపించారు.

* * *

డ్యానిస్ యూనివర్సిటీ విద్యార్థి. చదువు పూర్తయిన తర్వాత భారతదేశం చుట్టి రావాలని అనుకున్నాడు. భారతదేశ సంస్కృతీ సంప్రదాయాలను గూర్చి వినడమే తప్ప చూడకపోవడం అతనిలో మరింత ఆసక్తిని రేపాయి.

పాకెట్‌మనీగా తాను దాచుకున్న సొమ్ము, తన ఫ్రెండు వుత్సనోవ్ దగ్గర తీసుకున్న డబ్బులు పట్టుకుని ముంబాయిలో దిగాడు. తనకు అత్యవసరమైన సామాన్లు మాత్రమే తనతో తీసుకుని వచ్చాడు.

దేశంలో ముఖ్య పట్టణాలు... అక్కడ చారిత్రక ప్రదేశాలు చూడటంతో బాటు ప్రజల జీవన విధానాన్ని కూడా పరిశీలించాడు. తను తెలుసుకున్న విషయాలను తెచ్చుకున్న పుస్తకంలో రాసుకుంటున్నాడు.

విశాఖపట్టణం మత్స్యకారుల జీవనాన్ని పరిశీలించడానికి సముద్ర తీరంలోకి వెళ్ళాడు. వారు చేపలను పట్టడం... పడవలతో సముద్రంలోకి వెళ్ళడం.. తీరంలో ఇసుకలో కూర్చుని వలలకు చిరుగులు కుట్టుకోవడం అతనికి ఎంతో ఆసక్తిని కలిగించాయి. వారితో కలిసిపోయి వారి గురించి రకరకాల వివరాలు తెలుసుకున్నాడు.

"నిన్న ఓ అమ్మాయి వచ్చింది.. అన్ని విషయాలూ అడిగింది... మీలాగే ఎర్రగా దొరసానిలా ఉంది" ఓ వృద్ధుడు చెప్పాడు.

డ్యానిస్‌కు మొదట ఏమీ అర్థం కాలేదు.

చదువుకున్న పక్కనున్న వ్యక్తి విడమరిచి చెప్పడంతో తెలిసింది. "ఏది? ఎక్కడుంది?" అడిగాడు.

"ఏమో?" మత్స్యకారుడు మొహం చిట్లించాడు.

ఆ మర్నాడు కూడా డ్యానిస్ విశాఖ తీరం వెంబడి రుషికొండ వరకూ వెళ్ళాడు. అక్కడ సముద్ర కెరటాలతో ఆడుకుంటూ ఒడ్డుకు కొట్టుకువచ్చే గవ్వలను ఏరుకుంటూ ఆ అమ్మాయి కనిపించింది. దగ్గరికి వెళ్ళి పలకరించాడు – "డ్యానిస్ నాపేరు... రష్యా నుంచి వచ్చాను!" అన్నాడు.

ఆమె కళ్ళల్లో విస్మయం.

"రష్యనా.. నేనూ రష్యా నుంచే వచ్చాను... నా పేరు అలెగ్జాండ్రా..." పరస్పరం పరిచయాలు చేసుకున్నాడు.

దేశం కాని దేశంలో తన భాష మాట్లాడే తన దేశస్తుడు కనిపించినందుకు ఆమె ఎంతో ఆనందించింది. "టూరిస్టుగా భారత్‌లో ఎన్నో ప్రాంతాలు

చూశాను. ఈ దేశంలో మిమ్మల్ని చూస్తుంటే నా దేశాన్ని చూసినట్టు ఉంది-" అభినందించింది.

ఆమె అభినందన అతనిలో ఆనందాన్ని కలిగించింది.

ఇద్దరూ చాలాసేపు మాట్లాడుకుంటూ ఇసుకలో నడుచుకుంటూ రుషికొండ బీచ్ రెస్టారెంటుకు వచ్చారు. "సాయంత్రం అవుతోంది... మంచి టీ తాగాలని ఉంది. నాతో వస్తారు కదా?" మర్యాదగా అడిగాడు డ్యానిష్. ఆమె నుంచి సమాధానాన్ని ఆశించకుండా ఎదురుగా వున్న టేబుల్ ముందు కూర్చున్నాడు.

ఆమె కూడా అతని పక్కన కూర్చుంది.

"ఒకే దేశానికి చెందిన వారమైనా... మన దేశంలో మనకు పరిచయం లేకపోవడం... యాదృచ్ఛికంగా ఇక్కడ స్నేహితులుగా మారడం..." డ్యానిస్ మధ్యలోనే ఆగిపోయాడు.

పరిచయం అయిన కొద్ది నిమిషాల్లోనే స్నేహితులు అనే పదాన్ని ఉపయోగించినందుకు ఆమె ఏమి అనుకుంటుందోనని సందేహించాడు. అయితే ఆమె అవేమీ పట్టించుకోకుండా "ఈరోజు నుంచి మనం గుడ్‌ఫ్రెండ్స్!" అంటూ టేబుల్‌పైన బేరర్ పెట్టిన టీ కప్పును అందుకుంది.

* * *

విశాఖపట్నం నుంచి హైదరాబాద్ వచ్చిన డ్యానిస్, అలెగ్జాండ్రాలు మరింత సన్నిహితులు అయిపోయారు. చార్మినార్, గోల్కొండ వంటి పురాతన కట్టడాలు చూసిన తర్వాత అక్కడ ఎన్నో విషయాలను పరిశీలించారు. ఎంతోమందిని కలుసుకున్నారు.

తర్వాత ఆగ్రాలో తాజ్‌మహల్‌ని చూశారు.

"ప్రియురాలి కోసం మహోన్నతమైన తాజ్‌మహల్ నిర్మించిన చక్రవర్తి చరిత్ర టూరిస్ట్‌గైడ్ ద్వారా తెలుసుకుని ఇద్దరూ ఎంతో ఆశ్చర్యపోయారు.

"భార్యాభర్తల అనుబంధం ఇంత గొప్పదా?" అలెగ్జాండ్రా ఓ రోజు ప్రశ్నించింది.

డ్యానిస్ ఏం మాట్లాడలేదు. తర్వాత నెమ్మదిగా "నేను ఎన్నో దేశాలు చూశాను. ఎంతోమందిని కలుసుకున్నాను. చాలా పుస్తకాలు చదివాను. కాని భారతదేశంలో పెళ్ళి, దాని పవిత్రత గూర్చి ఎక్కడా వినలేదు. కలిసి ఉండాలని అనుకుని నచ్చినంత కాలం కలిసి వుండి ఇక్కడ విడిపోరు. నూరేళ్ళు కలిసి జీవించాలని అందరూ కలిసికట్టుగా ఆశీర్వదించి పెళ్ళి చేసే సంప్రదాయం నాకు ఎంతగానో నచ్చింది!"

"ఈ దేశంలో ప్రేమికులే కాదు. భార్యా భర్తలు కూడా ఎంత గొప్పవారో అనిపిస్తుంది!"

తాజ్‌మహల్ వద్ద ఇద్దరూ ఫొటోలు తీయించుకున్నారు.

"కొద్దిరోజుల పరిచయానికే మన మధ్య అనురాగం మొగ్గ తొడిగింది. నా జీవితానికి నువ్వు తోడుండాలని కోరుకుంటున్నాను.. అదీ నీకు అంగీకారం అయితేనే..." నెమ్మది నెమ్మదిగా డ్యానిస్ చెప్పాడు.

అలెగ్జాండ్రా విస్మయంగా చూసింది.

తర్వాత దూరంగా నడుచుకుని వెళ్ళి ఓ పువ్వు తెచ్చి అతని చేతిలో పెట్టి సన్నగా నవ్వింది.

"మగవాళ్ళు... ఆడవాళ్ళకు పువ్వు ఇచ్చి తమ ప్రేమ సందేశం చెబుతారట.. ఈ దేశంలో విధానానికి వ్యతిరేకంగా చేస్తున్నావేం?" నవ్వుతూ ప్రశ్నించాడు.

"అవును... అన్నీ వ్యతిరేకంగానే చేస్తాను. మన దేశంలో వివాహానికి విరుద్ధంగా భారత సంప్రదాయాల ప్రకారం పెళ్ళి జరిగితేనే నీ ప్రేమను అంగీకరిస్తాను... సరేనా?" అంది.

"హురేకా!" అని అరవాలనుకున్న ప్రయత్నాన్ని విరమించుకుని ఆమెను దగ్గరకు తీసుకుని ముద్దు పెట్టుకున్నాడు.

తర్వాత బ్యాగులోంచి వెతికి ఒక పేపర్ కటింగ్ ఆమెకు చూపించాడు. బెంగుళూరులో ఆధ్యాత్మిక ప్రవచన వేదిక ప్రకటన అది. వారు ఇటువంటి వివాహాలను దగ్గరుండి జరిపిస్తారని అందులో ఉంది.

ఆ మరునాడు వారిద్దరూ బెంగుళూరు వెళ్ళే విమానం ఎక్కారు. డ్యానిస్ సంతృప్తిగా విమానంలో రిలాక్స్ అయ్యాడు.

* * *

బళ్ళారి.

సాయంత్రం ప్రశాంతంగా ఉంది.

'బసవభవన్' మాత్రం హడావుడిగా వుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఎంతోమంది ఆ భవన్‌లో కల్యాణమండపం చుట్టూ ఆశీనులయ్యారు.

ఏప్రిల్ 15, 2004 తేదీ సాయంత్రం 6.10 నిమిషాలకు పెళ్ళి ముహూర్తంగా 'ఆధ్యాత్మిక ప్రవచనవేదిక' పెద్దలు నిర్ణయించారు. ఈ వేదికకు చెందిన బి.ఎం. ఈశ్వరప్ప, సి.ఎం. వీరభద్రయ్య దంపతులు పెళ్ళి పెద్దలుగా వ్యవహరించారు. వీరు కన్య అలెగ్జాండ్రా తరఫున కన్యాదాతలుగా వ్యవహరించారు.

వరుడు డ్యానిస్ తరఫున ఎస్.సి. కళ్ళిమర దంపతులు పాల్గొన్నారు.

పెళ్ళి పీటలపైన రష్యన్ యువతీ యువకులు ఆశీనులయ్యారు. హిందూ సంప్రదాయం ప్రకారం పెళ్ళికూతురు పట్టుచీర కట్టుకోగా, పెళ్ళికొడుకు తెల్లని పంచె కట్టుకుని ఒకరిపక్కన ఒకరు కూర్చున్నారు.

సంప్రదాయాల ప్రకారం వేదమంత్రాల మధ్య మూడుముళ్ళు వేసి మంగళసూత్రాన్ని కట్టాడు.

బళ్ళారి పట్టణంలో ప్రముఖ వ్యాపారి సాహుకర సతీష్ బాబు అతని మిత్రబృందం ఈ కార్యక్రమానికి హాజరై అక్షింతలు చల్లి వధూవరుల్ని ఆశీర్వదించారు.

వీరశైవధర్మం సాక్షిగా భార్యాభర్తల మయ్యామని వారిద్దరూ అందరి ముందూ ప్రమాణం చేశారు.

అంతవరకూ స్నేహితులుగా మసలిన వారిద్దరూ ఆ రోజు నుంచి ఒకరికొకరు తోడూ నీడలుగా ఒకటి అయ్యారు.

వేలమైళ్ళ దూరం నుంచి టూరిస్టులుగా వచ్చేసి మన ధర్మం పట్ల ఆకర్షితులై దంపతులుగా మారిన రష్యన్ యువతీ యువకుల్ని ఎంతోమంది అభినందించారు.

* * *

అర్ధరాత్రి పన్నెండు గంటలైంది.

తాజ్‌హోటల్‌లో హడావుడి ఇంకా తగ్గలేదు.

డ్యానిస్, అలెగ్జాండ్రా ఇద్దరూ అంతవరకూ కబుర్లు చెప్పుకుని అప్పుడే భోజనాన్ని ముగించారు.

హోటల్ ముందు లాన్‌లోకి వచ్చారు.

"చల్లగా వుంది... కాసేపు కూర్చుందామా?" ఆమె ఆప్యాయంగా అడిగింది. అతను అభ్యంతరం చెప్పలేదు.

ఇద్దరూ పక్కనున్న లాన్‌లో బెంచ్‌పై కూర్చున్నారు.

చుట్టూ ఉన్న కాంతి పుచ్చపువ్వులా ఉంది. దూరంగా రోడ్డుపైన వెళుతున్న వాహనాల ధ్వనులు ఉండి ఉండి వినిపిస్తున్నాయి.

"అలెగ్స్! రెండు రోజులుగా నీతో ఓ విషయం చెప్పాలని అనుకుంటున్నాను!"

"ఏమిటది?"

"రష్యా నుంచి టూరిస్టులుగా వచ్చి భార్యాభర్తలుగా మారాం. భారతదేశ ఆచార వ్యవహారాలు వివాహ వ్యవస్థ మనకెంతో నచ్చాయి. ఈ కట్టుబాట్లకే మనం ఆకర్షితులం అయ్యాం..."

"చెప్పు డ్యానీ... ఆగిపోయావేం!"

"మన సంప్రదాయాల్ని వదిలిపెట్టినప్పుడు మన పేర్లు ఎందుకు వదిలిపెట్టకూడదు. ఇండియా విధానాలు నచ్చినప్పుడు ఇక్కడి పేర్లే మనం ఎందుకు పెట్టుకోకూడదు. మనం పేర్లు మార్చుకుందాం. నీకేమైనా అభ్యంతరమా...?"

అతని మాటలు మెల్లమెల్లగా ఆమె హృదయాన్ని తాకాయి... "నా మదిలో ఆలోచన నీ మాటల్లో బైటికి వచ్చింది. నేనూ అదే అనుకుంటున్నాను.." అంది.

తర్వాత ఇద్దరూ పావుగంట తర్జన భర్జనలు పడ్డారు.

"నా పేరు డ్యానిస్ కాదు... దినేష్"

"నా పేరు ఉషా... అలెగ్జాండ్రా కాదు..."

ఇద్దరూ ఒకరికొకరు షేక్‌హ్యాండ్‌లు ఇచ్చుకున్నారు.

★

"మగవాళ్ళు... ఆడవాళ్ళకు పువ్వు ఇచ్చి తమ ప్రేమ సందేశం చెబుతారట.. ఈ దేశంలో విధానానికి వ్యతిరేకంగా చేస్తున్నావేం?" నవ్వుతూ ప్రశ్నించాడు. "అవును... అన్నీ వ్యతిరేకంగానే చేస్తాను. మన దేశంలో వివాహానికి విరుద్ధంగా భారత సంప్రదాయాల ప్రకారం పెళ్ళి జరిగితేనే నీ ప్రేమను అంగీకరిస్తాను... సరేనా?" అంది. "హురేకా!" అని అరవాలనుకున్న ప్రయత్నాన్ని విరమించుకుని ఆమెను దగ్గరకు తీసుకుని ముద్దు పెట్టుకున్నాడు.

ఇవిగో దెయ్యాలు!

లక్ష్మి

దెయ్యాలున్నాయంటారా?

ఉంటేగింటే -

వాటిరూపు రేఖా విలాసాలెట్లా వుంటాయి?

అవి మనుషుల్ని ఏ విధంగా పట్టి పీడిస్తాయి?

ఇవన్నీ దెయ్యాల గురించి వినవచ్చే ప్రశ్నలు. వీటికి సమాధానాలు తలొకరు తలోవిధంగా చెబుతారు!

ఒకరు దెయ్యాలున్నాయంటారు!

వాటి గురించి సినీమాలు కూడా తీస్తుంటారు!

ఇంకొకరు ఏమిటేమిటీ అని ఆశ్చర్యపోతారు!

దెయ్యమా గాడిద గుడ్డా తీసిపారేయమంటారు!

అమావాస్య అర్ధరాత్రి నేను చూసేనని ఒకరంటే - నాకు చూపించు వాటి సంగతి నేను చూసేస్తానని ఇంకొకరు సవాలు చేస్తారు!

కొందరు దెయ్యాల గురించి భయంకరమైన కథలు చెప్పి బెదర కొడతారు. మరికొందరు నిశ్చింతగా నిద్రపొమ్మని సలహా ఇస్తారు!

ఇందరు ఇన్ని రకాలుగా దెయ్యాల గురించి మాటాడుకోవడం వల్ల వినేవాళ్ళు ఏది నిజమో, ఏది కాదో తేల్చుకోలేక తెల్లమొహంతో వింటుంటారు!

దెయ్యాల్ని విడిచిపెట్టండి!

దెయ్యాల్ని తలదన్నే మనుషులు మనతోపాటు ఈ నేలమీదే బతుకుతున్నందుకు మనం భయపడాలి!

కళ్ళముందు తిరుగుతున్న ఈ దెయ్యాల్ని విడిచిపెట్టి డవుట్లో వున్న దెయ్యాల్ని పట్టించుకోడం పద్ధతి కాదు!

మనతోపాటు బతికే ఈ దెయ్యాలు పట్టుకుంటే ఒక పట్టాన విడిచిపెట్టవు. నెత్తురు పీలుస్తాయి. నమిలి మింగేస్తాయి!

హింసపెట్టి మంచమెక్కిస్తాయి!

దెబ్బతీసి చావగొడతాయి!

దెయ్యాలంటూ వుంటేగింటే - అవి ఈ మనిషి దెయ్యమ్ముందు అప్టరాలే అవుతాయి!

కామినీ ఢాకినీ అంటూ దెయ్యాలకు బిరుదులున్నట్టే - మనిషి దెయ్యాలక్కూడా కొన్ని బిరుదులున్నాయి!

ఒకరకం దెయ్యాలు -

నీతులు చెబుతూనే గోతులు తీస్తుంటాయి!

పదిమందిలో ఈ దెయ్యాలు అత్తగారి రూపంలో కోడలు పిల్లకి బుద్ధులు చెబుతుంటాయి. పెద్దల్ని గౌరవించి పుణ్యం కట్టుకోమని హెచ్చరిస్తుంటాయి!

అత్తగారి సుభాషితాలకు ఇరుగూ పొరుగూ మురిసిపోతారు. ఎంతో పుణ్యం చేసుకుంటేనేగాని ఆడపిల్లలకు అల్లాంటి అత్తగారు దొరకదని చెప్పుకుంటారు!

కోడల్ని కన్న వాళ్ళు ఆ ఇంటికి వచ్చినప్పుడు మాత్రం -

వాళ్ళ కాళ్ళకి నీళ్ళిస్తే నీ కంట్లో కారం పోస్తానని అల్టిమేటమిచ్చే అత్త ఆర్డినరీ దెయ్యం కానేకాదు. నీతుల దెయ్యం!

లక్షాధికారికి ఒక్కగానొక్క కూతురని తెలిసి పెళ్ళి చూపులకొచ్చిన కుర్రాడు - అత్తమామల ముందు ఎంతో వినయంగానే ప్రవర్తిస్తాడు!

ఎంతకట్నం కావాలని అడగొద్దంటాడు!

కానుకల లిస్టు చదవద్దంటాడు!

కట్నకానుకలతో జరిపించే పెళ్ళి నాకిష్టముండదంటాడు. మీ అమ్మాయే నాకు కట్నమంటాడు. పెద్ద కానుకంటాడు!

సదరు చిలకపలుకులకు పరవశిస్తారు - ఆడపిల్లను కన్నవాళ్ళు. దేవుడిచ్చిన అల్లుడని ప్రకటించి - అతని కాళ్ళు కడిగి కన్యాదానం చేసుకుంటారు!

కొత్తకాపరం పాతపడకముందే -

"మీ నాన్నగారు దగ్గుతున్నారుట! అదేం దగ్గో ఏమిటో? ఆ పల్లెటూళ్ళో ఎందుకు? ఇక్కడికొస్తే పెద్ద పెద్ద డాక్టర్లు బోలెడుమంది వున్నారు. ఎవరికైనా చూపిద్దాం!" అంటాడతను.

అదంతా మావగారి మీద ప్రేమ అనుకుంటుందామె!

అంతేతప్ప -

మావగారెంత చప్పున కాలం చేస్తే అంత చప్పున తన దశ తిరుగుతుందనే ఆశల పల్లకిలో అతగాడు ఊరేగుతున్నాడని అనుకోలేదు గదా?

ఇది ఆశల ముసుగులో బతుకుతున్న -

ఆదర్శదెయ్యం కథ!

అధికార దెయ్యాలు అధికారం కోసం వెంపర్లాడతాయి. తాను పెరిగేందుకు సవాలక్ష మార్గాలు వెతుకుతుంటాయి!

అసూయ దెయ్యాలు సరేసరి. అవి సుఖపడవు. ఇతరులను సుఖపెట్టవు! నిత్యశంక పెట్టుబడిగా పెట్టుకుని విలయతాండవం చేస్తాయి!

ఇన్ని రకాల దెయ్యాలు మన మధ్యనే మనతోపాటే వుంటాయి. హల్లో అని పలకరిస్తాయి. పెదాల మీద నవ్వులు వెలిగిస్తాయి. కడుపులో విషం దాచుకుని కాటువేసే ఛాన్సుకోసం ఎదురు చూస్తుంటాయి!

ఈ నేపథ్యంలో-

మన మధ్యవున్న దెయ్యాల్ని విడిచిపెట్టి - వేరే దెయ్యాల గురించి వెతుక్కోడం... తర్జన భర్జనలు చేయడం శుద్ధ వేస్టని స్వాభిప్రాయం!

మీ అభిప్రాయం కూడా ఇదే కదూ!

★

"కత్తి పోయి డాలు వచ్చె ధాం... ధాం... డాలు పోయి రొట్టె వచ్చె ధాం... ధాం.. రొట్టె వచ్చి తోక పోయె ధాం... ధాం...



రుక్మిణి

చింతచెట్టు కింద పోరగాండ్లు ఎగురుకుంటూ పిచ్చిపాటలు పాడుకుంటున్నారు. అప్పుడే కాస్తంత కునుకు తీద్దామనుకుని చెట్టుకింద మంచం వేనుకొని వండుకొన్న జక్కులోడికి ఒళ్ళు మండిపోయింది. లేచి బకాసురుడిలా వాళ్ళ మీద విరుచుకుపడడంతో పోరగాండ్లు ఎక్కడి వాళ్ళక్కడ పరారై పోయారు. జక్కులోడి మనసంతా చిందర వందరగా మారి లేచి అట్లా రావిచెట్టు చప్టా దగ్గరికి బయలుదేరాడు. అప్పటికే యాద్గిరి, మల్లేశ్ కూలబడి కులాసాగా కబుర్లు చెప్పుకుంటున్నారు. యాదగిరి గుప్పుమని బీడీ పీకి ఆనందంగా చెట్టుపైన పిట్టలవంక చూస్తూ వెల్లకిలా విక్రమాదిత్యుని ఫోజులో కాలుమీద కాలువేసుకొని దర్జాగా ఒరిగి పడుకున్నాడు. జక్కులోడు ఉస్సురని తలపీక్కొని కూలబడ్డాడు.

"పోరగాండ్లకు భయం లేకుండా పోయింది. తు... సొల్లుపాటలు... సోది మాటలు..." జక్కులోడు మటమటలాడాడు. తర్వాత విక్రమాదిత్యుని ఫోజులో యాద్గిరి.. సామాన్యపౌరుడి పాత్రలో మల్లేశ్ సంభాషణ బహు రసవత్తరంగా సాగింది.

* * *

"బాబుగారూ ప్రజలు అల్లాడుతున్నారు. ముఖ్యంగా రైతులు సేద్యపు నీటి కోసం ఛస్తున్నారు. పంటలు ఎండిపోయి" – సామాన్యుడి పాత్రలో మల్లేశ్ వినయంగా విక్రమాదిత్య బాబుగారికి విన్నవించుకున్నాడు.

"హహహ్హా... అది గత 57 సంవత్సరాలుగా పరిపాలన సాగించిన దుష్టకాంగీ ప్రభుత్వ పరిపాలన ఫలితమని తెలియజేసుకుంటున్నాను."

"బాబుగారూ కరెంటు ఛార్జీలు విపరీతంగా పెరిగిపోయాయని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు."

"హుఁ... అది గత 57 సంవత్సరాలుగా దుష్టపాలన సాగించిన కాంగీ ప్రభుత్వ పరిపాలన ఫలితమని తెలియజేసుకుంటున్నాను."

"తాగడానికి నీరు లేక ఆడపడుచులు కుండలు నెత్తిన పెట్టుకొని మైళ్ళకొద్ది మంచినీటి కోసం అవురావురుమని అంగలారుస్తూ పోతున్నారు పాపం.

"అదీ దుష్ట కాంగీ పరిపాలన ఫలితమని తెలియజేసుకుంటున్నాను" విక్రమాదిత్యబాబుగారు. నును గడ్డం నిమురుకుంటూ నింపాదిగా అన్నారు.

ఉపాధి లేక కూలీనాలి పనులు లేక జిల్లాల నుండి జనాలు వలసలు పోతున్నారు, తిండికి అలమటిస్తున్నారు.



దుష్టకాంగీ 57 సంవత్సరాలు... పరిపాలన తెలియజేసుకుంటున్నాను (విక్రమాదిత్య బాబుగారి వింతనవ్వు)

నీరు–మీరు, వారు–వీరు కార్యక్రమంలో కోట్లాది రూపాయలు.

ప్రపంచ బ్యాంకు నుండి వేల కోట్ల రూపాయలు అప్పు తెచ్చి పనికి రాని ఫ్లైఓవర్లు... రోడ్లు... జనాలకు మంచి జరగలేదని గోల.

"ఛ... ఛ... దుష్టకాంగీ... రాష్ట్రాన్ని హైటెక్ లెవల్లో అభివృద్ధి చేస్తుంటే సహించలేక చేసే దుష్... ప్రచారం... రాష్ట్ర అభివృద్ధికి అడ్డంకులు కల్పిస్తున్నారని తెలియజేసుకుంటున్నాను.

అక్కడ ఉన్న జనాలు ఈ డ్రామా భాగోతం చూసి పగలబడి నవ్వి పొట్ట పట్టుకొని విజయసంకేతం రెండు వేళ్ళూ చూపిస్తూ బాబుగారి భాగోతం ముగిసినట్టేనా అని అడిగారు'.

* * *

బాబుగారు మహాచతురుడు.

రాజశేఖరుడు కొలువుదీరి వున్నాడు. బాబు విక్రమాదిత్యుడు ఆక్రోశంగా ఆరోపణలకు తగులుకున్నాడు.

"దుష్టకాంగీ అధికారంలోకి వచ్చిన పదిరోజుల్లో నూటపదకొండు మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. దీనికి బాధ్యులెవరు. వారి పరిస్థితి ఏమిటో తెలియజేయాలని మనవిజేసుకుంటున్నాను..." అని వాపోయి ప్రశ్నించాడు.

"అయ్యా తమ విధానాలు, సంవత్సరాల తరబడి ప్రపంచ బ్యాంకు పరిపాలనా ఫలితాలు ఈ రూపేణా రైతుల ప్రాణాలు హరించి వేస్తున్నాయని తెలియ చేసుకుంటున్నాను."

రాజశేఖరుని జవాబుకు బాబుగారు నిరుత్తరుడయ్యాడు.

రెండు పోయి అయిదు వచ్చే ధాం... ధాం... ధాం.. పోరగాండ్లు బజారు నుండి ఎగురుకుంటూ పాడుకుంటూ పోతున్నారు.

ఆ పిచ్చి భాగోతం ముగిసేసరికి జనాలు నవ్వి నవ్వి అలసిపోయి మూర్ఛలోకి జారుకున్నారు. ★

సోరియాసిస్

డా॥ నాగినేని భాస్కరరావు

సాధారణంగా వచ్చే చర్మ వ్యాధుల్లో సోరియాసిస్ ఒకటి. చర్మాన్ని, కీళ్ళను ప్రభావితం చేసే ఈ జబ్బు జనాభాలో 1-2% ప్రజలను పట్టి పీడిస్తున్నది. సోరియాసిస్ ఒక ఆటో-ఇమ్యూన్ కలత. బాహ్య లేక అంతర ప్రేరణలతో ఒక వంశపారంపర్యంగా ఏర్పాటైన వ్యక్తిలో కలిగే చర్మపు మార్పు లేక దీర్ఘకాలిక వాపు సోరియాసిస్. ఎర్రని పాప్యూల్స్, ప్లేక్స్ కప్పుతో వుండే 'వెండి'లా మెరిసే తెల్లని పొలుసులుండటం ఈ సోరియాసిస్ ప్రధాన లక్షణం.

కారణాలు : 1. ఇది ఎలా వస్తుందో పూర్తిగా తెలుసు. 30% రోగుల్లో వంశపారంపర్యం ఒక కారణమని కుటుంబ చరిత్ర ద్వారా తెలుస్తున్నది. గట్టె సోరియాసిస్‌లో స్ట్రెప్టోకోకస్ వల్ల కల్లు వ్యాధి ఒక కారణంగా భావింప బడుతుంది. 3. దెబ్బతగలటం, వినాళ గ్రంధుల కారణాలు, మానసిక ఉద్రిక్తత కూడా సోరియాసిస్ రావడానికి పాత్ర వహిస్తున్నాయి.

లక్షణాలు : సోరియాసిస్ ఏ వయస్సు వారికైనా రావచ్చు. అయితే ఎక్కువ మూడవ దశకంలో సాధారణంగా వస్తుంది.

ప్రదేశాలు : మాడు, మోచేతులు, మోకాళ్ళు, వీపు, అరచేతులు, పాదాల్లో సోరియాసిస్ వస్తుంది. చంకల్లో, గజ్జల్లో కూడా వస్తుంది. గోళ్ళు, కీళ్ళు కూడా ప్రభావితమవుతాయి. సోరియాసిస్ ఏ లక్షణాలు లేకుండా వుంటుంది. దురద పుట్టిస్తుంది. చలికాలంలో ఎక్కువవుతుంది.

విషమ పరిస్థితులు : ఎ) సోరియాటిక్ ఎరిత్రోడెర్మా బి) చీముతో కూడిన సోరియాసిస్ సి) సోరియాసిస్ వల్ల కీళ్ళ నొప్పులు.

వ్యాధి నిర్ధారణ : ఎ) ఎక్కువగా చరిత్ర, వైద్య పరీక్షల ఆధారంగానే బి) బయోప్సి - పెద్దగా ఉపయోగపడదు.

చికిత్స : ఎ) శక్తివంతమైన కార్టికో స్టెరాయిడ్స్ చికిత్సలో ముఖ్యభాగం ఉదా: 1) 0.05% క్లోబెటాసోల్ ప్రొపియోనేట్, 2) 2.5-5% కోల్ టార్ ప్రోడక్ట్ 3) సాలిసైలిక్ ఏసిడ్ 3-6%, 4) 0.1 నుంచి 1' ఆంత్రానిల్, 5) కాల్సిపోట్రియోల్ 6) ఫొటోథెరపీ పియువిఏ, నేరోబ్యాండ్ యువిబి ఫొటోథెరపీ.

ఇతర వైద్యం : 1) ఫొటోకెమోథెరపి - పియువిఏ 2) మొండికేసుల్లో, బాగా తీవ్రంగా ఉన్న రోగులకు మెథోట్రెక్సేట్, సైక్లోస్పోరిన్ మందులను వాడతారు. 3) ఎట్రినేట్, అసిట్రిటిన్ అను మందులను పస్లుటార్‌గట్టా ఎరిత్రోడెర్మిక్ సోరియాసిస్‌లలో వాడతారు.

కొన్ని చిట్కాలు : 1) రోగికి అభయప్రదానం అవసరం. ఈ జబ్బు అంటువ్యాధి కాదని చెప్పాలి. 2) అది ఎక్కువ కాలం వుండవచ్చు. లేదా పోయి మధ్య మధ్యలో రావచ్చు. 3) నోటి ద్వారా శరీరంలోకి కార్టికో స్టెరాయిడ్స్ ను మామూలుగా ఇవ్వరాదు. కాని తీవ్రంగా ఉన్న ఎరిత్రోడెర్మిక్ లేక సోరియాసిస్ వల్ల కలిగే కీళ్ళ నొప్పుల్లో వాటిని అవసరమైన మేరకు వాడాలి.

గజ్జి లేక ఎగ్జిమా

ఎగ్జిమా అను గ్రీకు పదానికి తటాలున (పైకి) లేచు లేక 'చిన్నగడ్డ'గా బయటపడటం అని అర్థం. ఎగ్జిమా అన్నా చర్మపు వాపు అన్నా దాదాపు ఒకే అర్థంలో వుండే స్థితులే. బాహ్య లేక అంతర (శారీరక) కారణాల వల్ల చర్మంలో కలుగుతున్న వాపుకు సంబంధించిన క్రమాన్నే ఎగ్జిమా లేక గజ్జి అంటారు. దీనికి రూపాన్ని బట్టి రెండు దశలున్నాయి. : ఎ) తరుణదశ-ఎర్రబడటం, నీరు చేరటం, గడ్డగా రావడం, నీరు నిండిన సంచిగా మారటం - రసి కారటం, చెక్కు కట్టటం బి) ఉపతరుణ దశ : పొరలుగా కావటం, మందపడటం, చిట్లిపోవడం, ఎక్కువ రంగును కలిగి ఉండటం.

రకాలు : కారణాన్ని బట్టి రెండు రకాలు. 1) బాహ్యకారణాల వల్ల కలుగు ఎగ్జిమా, 2) అంతర

కారణాల వల్ల కలుగు ఎగ్జిమా.

ఎలర్జిక్ కాంటాక్ట్ డెర్మటైటిస్ అంటే ఏదేని వస్తువు శరీరానికి పడకపోతే వచ్చే చర్మం వాపు లేక మార్పులన్నమాట. దాదాపు 2800 వాతావరణపు పదార్థాలు ఎలర్జీని పుట్టిస్తాయి. కొన్ని 1) మాడు - జుట్టుకు వేసుకునే రంగు 2) ముఖం - అందానికి వాడే పదార్థాలు, వాసనలు, కుంకుమ, అంటించుకునే బొట్టు బిళ్ళలు, పుప్పొడి రేణువులు, సిమెంటు, కలప నుండి వచ్చే పొడి. 3) కనురెప్పలు - పూలమొక్కల పుప్పొడి ఉదా: గోళ్ళరంగు, కండ్లలో వేసుకునే మందు చుక్కలు, కనురెప్పలకు పెట్టుకునే కాటుక. 4) చెవి తమ్మెలు - లోహంతో చేసిన చెవిరింగులు, వినికిడికి ఉపయోగించే పరికరాలు, చెవిలో మందు చుక్కలు (ముఖ్యంగా నియోమైసిన్ కలిసినవి) 5. మెడ - నికెల్‌తో చేసిన ఆభరణాలు, గాలిలో వచ్చే హానికర పదార్థాలు, సాగేదుస్తులు, చెమట పట్టకుండా వాడే మందులు, 6) శరీరం - దుస్తులు కుట్టడంలో ఉపయోగించే నికెల్, సాగే దుస్తుల్లో రబ్బరు, చెమటపట్టకుండా ఉపయోగించే వస్తువులు, 7) తొడలు, కాళ్ళు, పాదాలు - జేబులో పెట్టుకున్న నాణేలు, తాళం చెవులు, పెన్నులు. చర్మవ్యాధులకు వాడే పై పూత మందులు, కాళ్ళకు ఉపయోగించే తోలు లేక రబ్బరు.

చికిత్స, నివారణ : ఎలర్జీ కారణాన్ని తొలగించటం చికిత్సలో ముఖ్య భాగం. లక్షణాన్ని బట్టి మందివ్వాలి. ★



తల్లీ నిను తలంచి

(9వ పేజీ తరువాయి)

బడుద్దాయని, బడుద్దాయి" అంటూ ముద్దు ముద్దుగా కొడుకుని కోపగించుకుంది.

ఆమె అటుపోయిందో లేదో, దుప్పటితో కాళ్ళను తుడుచుకున్నాడు. అప్పుడు గానీ సాంత్వన పడలేదు శరత్.

* * *

"దేవుడే లేడనే మనిషున్నాడూ ఊఊఊ.... అమ్మే లేదను వాడు ఇలలో లేడు" రేడియో పాడుతోంది.

శరత్‌కు అమ్మ గుర్తుకు వచ్చింది. ఆ వెంటే తన కుటుంబ విషయాలన్నీ ఒక్కొక్కటిగా..... తెరమీద కదులుతున్న సినిమా మాదిరిగా బుర్రలో రీళ్లు తిరిగాయి.

తన తండ్రి రెండో ఏటే వాళ్ళ నాన్న చనిపోయాడని నాయనమ్మ చెప్పేది. అప్పటిదాకా ఉమ్మడిగా ఉన్న నలుగురు అన్నదమ్ముల కుటుంబం విడిపోయింది.

మిగిలిన ముగ్గురూ కలిసి నాయనమ్మను మోసం చేశారు. ఒక్క సెంటు పొలం కూడా ఆమెకు పంచలేదు. అదేమని అడిగితే "మీ ఆయన వైద్యానికి ఎంతయిందనుకుంటున్నావూ" అంటూ దీర్ఘాలు తీశారంట.

"మరి మా ఆయన జీతం ఏమయిందీ" నాయనమ్మ ఊరుకోకుండా ప్రశ్నించింది.

మౌనమే వారి జవాబయ్యిందంట.

నాయనమ్మ పుట్టింటి వాళ్ళు గేదెనొకదానిని తోలిపోయారు. "చేసేదేముంది, అంతా నీ తల రాత, పాడి అమ్ముకుని బతుకు" అంటూ నాయనమ్మ అన్న రంగయ్య సలహా ఇచ్చి వెళ్ళిపోయాడు.

అది మొదలు పాడి మీదొచ్చే ఆదాయంతో పాటు, కూలీనాలీ చేసి కొడుకును చదివించింది నాయనమ్మ. ఆ రోజుల్లో గ్రామంలోని దాదాపు ఏడెనిమిది మందితో పాటు ఎస్సెస్సెల్సీ అయిన తర్వాత సంతనూతలపాడు దగ్గరున్న మైనంపాడులో టిటిసి పూర్తిచేశాడు నాన్న. ఉద్యోగాలకు కొరవ లేని రోజుల్లో వాళ్ళ నాన్న మాదిరిగానే నాన్నకు కూడా ఉపాధ్యాయుడిగా ఉపాధి దొరికింది. ప్రారంభంలో నెలకు రూ. 75 జీతమని చెప్పేవాడు. అలా కుటుంబం పరిస్థితి తిరిగి గాడిలో పడింది. సొంతూరు పక్కనే ఉద్యోగం కావటంతో రోజూ సైకిలుమీద పోయివచ్చేవాడు. నాన్న జీతం, అమ్మ కాయకష్టం కలిపి రూపాయి రూపాయి కూడబెట్టి ఏడు ఎకరాల పొలం కొన్నారు. ఇద్దరు అక్కలకూ పెళ్ళిళ్ళు అయిపోయాయి. ఎంసెట్‌లో ర్యాంకు వస్తే ఇక తన దశ తిరిగినట్లే. అమ్మ కలలు పండుతాయి. నాన్న కోరిక నెరవేరుతుంది. తన కోరిక మాట ఎట్లాగున్నా దాన్ని గట్టున పెట్టి ఎంసెట్ ర్యాంకు కోసం రాత్రింబవళ్ళూ కష్టపడుతున్నాడు.

* * *

" అల్లుడూ రారా...ఎప్పుడు రాక" ఆహ్వానించాడు శరత్‌కు మామ వరుస చెంచయ్య.

"కోర్సు అయిపోయిందంట గదా? ఏవి చేయాలనుకుంటున్నావు." మళ్ళీ తనే ప్రశ్నించాడు.

"అవును మావా. ఆ పని మీదే మీ దగ్గరకు వచ్చాను." అంటూ ఆయన ముఖంలోకి పరికించాడు శరత్.

"అయితే ఏంటంట. నువ్వూ అమెరికా వెళ్తానంటావా?. మీ నాన్న చెప్పాడులే". అంటూ లేచి వెళ్ళి కొడుక్కి ఫోను చేశాడు.

అవతలి నుంచి హలో అనగానే "ఒరేయ్, మనోడు శరత్ నీతో మాట్లాడాలంట చూడు. నే తర్వాత మాట్లాడతాలే." అంటూ ఫోనును శరత్ చేతిలో పెట్టాడు.

* * *

"హలో.... శరత్, నువ్వేనా? నేను, చెంచయ్య మావను మాట్లాడుతున్నాను.

"ఆ... చెప్పు మావయ్య. ఏంటీ ఈ టైంలో ఫోను చేశావు."

"మీ అమ్మకు బాగా లేదురా. చెన్నై తీసుకుపోయారు. నువ్వు వెంటనే బయలు దేరి వస్తే మంచిది. మీ నాన్న వాళ్ళంతా ఇప్పుడే బయలుదేరి వెళ్ళారు." వివరించాడు చెంచయ్య.

"అట్లానా? నాకిప్పటికిప్పుడు ఎట్లా కుదురుద్దని అనుకున్నారు. అయినా మావా నీకన్నీ తెలుసుకదా? నువ్వు చెప్పొచ్చుకదా" అసహనంతో ప్రశ్నించాడు శరత్.

"ఏంట్రా శరత్, నువ్వు మాట్లేదేది. అయినా జబ్బులు చెప్పొస్తాయా, ఏంటి?" ఎదురు ప్రశ్నించి, సమాధానం కోసం ఎదురు చూశాడు చెంచయ్య.

"ఇప్పటికిప్పుడంటే వీల్లేదు మావయ్యా, నాలుగురోజులాగి రావటానికి ప్రయత్నిస్తానని మా నాన్నకు చెప్పు. ఉంటాను." అంటూ ఫోను పెట్టేశాడు శరత్. హతాశుడయ్యాడు చెంచయ్య.

* * *

"హలో.... నేనురా. చెంచయ్యను. భారతదేశం నుంచి పల్లెటూరి గబ్బిలాయిని మాట్లాడుతున్నాను గుర్తు పట్టావా? బాబూ." వ్యంగ్యం ధ్వనించింది. తీవ్ర కోపంగా ఉన్నట్లు మాటలే చెబుతున్నాయి.

" చెప్పు మావా" నీరసంగా జవాబిచ్చాడు శరత్"

"ఇంకా చెప్పేదేముందిరా? మీ అమ్మ చివరి చూపు కన్నా వస్తావో రావో? నీ ఇష్టం.

"నువ్వొస్తానంటే రెండు మూడు రోజులు కట్టెను ఉంచాలనుకుంటున్నార్రా, ఏ విషయం తేల్చి చెబితే..." మళ్ళీ తనే అడిగాడు.

"మావా, నేను అద్దాల మావ చేత పంపిన డబ్బందిందా?" మాట మార్చే ప్రయత్నం చేశాడు శరత్.

"నీ డబ్బు తగలబడ. దాన్ని తీసకపోయి కట్టకింద పారేయాల్సిందే. ఇంతకీ వస్తానంటావా? రానంటావా?" అసహనం గట్టు తెంచుకోవటంతో గొంతు పెంచి ప్రశ్నించాడు చెంచయ్య.

"మావయ్యా.... పని కానివ్వమని చెప్పండి." నసిగాడు.

"అంతేనంటావా?" చెంచయ్య కోపం తారాస్థాయికి చేరింది.

"ఏంచేయను చెప్పండి మరి. ఒప్పుకున్న కాంట్రాక్ట వర్క్ వదిలి వస్తే ట్వంటీ లాక్స్ పోగొట్టుకోవాల్సి వస్తుంది మరి. పైగా 50 లక్షల డాలర్లకు ఇల్లు కొన్నాను."

"మీ కొలీగ్స్ చూసుకోవచ్చని మా వాడు చెప్పాడు కదరా"

"నిజమేగానీ, వాళ్లంత బాగా చేయలేరు గదా?"

"సరే ఇంతకీ రానంటావు. సరే నీతో మాట్లాడినా, రాయితో మాట్లాడినా ఒకటే...నీ ఇష్టం వచ్చినట్లు చెయ్యి." ఫోను పెట్టేశాడు చెంచయ్య.

సీత శవాన్ని అంబులెన్స్‌లో తీసుకొచ్చారు. ఊరు ఊరంతా అక్కడకు చేరారు. వాళ్ళంతా దుఃఖంలో మునిగిపోయారు.

"పెళ్లయి ఈ ఊరు ఏమని వచ్చిందో, పాపం ఒచ్చిన కాడినుంచీ ఒకటే చాకిరీ అనుకో" దేవమ్మ అంది.

"తన బిడ్డ పెద్ద ఉజ్జోగం చెయ్యాలని ఆశపడింది. మొగాళ్ళు కూడా వెనకాడే పనులు చేసింది." బొటాబొటా రాలే కన్నీళ్ళతో అన్నాడు హనుమంతరావు.

"వీపు నొప్పి తగ్గాలంటే పని చేయకూడదని డాక్టరు చెప్పినా, పని చేయకపోతే బిడ్డ చదువుకి డబ్బు అందివ్వలేనేమోనని ఉరుకులు, పరుగులు తీసేది పాపం". మరో పెద్దావిడ వ్యాఖ్యానం.

"కూరగాయలు కొంటే పైసలు కరిగిపోతాయని కారమూ, పచ్చళ్ళూ తినేవాళ్ళు పాపం. చివరకు పచ్చళ్ళ కారణంగానే క్యాన్సరు తెచ్చుకుంది." సీత పక్కింటి గృహస్థుడు రాజయ్య వివరించాడు.

"జబ్బు చేసిన తల్లిని చూసేందుకు ఆ కొడుక్కి టైం లేదు. చివరకు కాటికి పోయే తల్లిని చూసేందుకూ ఆ బిడ్డకి టైం కుదరలేదు." మెటికలు విరిచి తల్లుల కష్టాలు చూడని కొడుకుల తీరుకు నిరసన ప్రకటించింది మంగమ్మ.

"ఒసూరుకోండమ్మో, తెగ మాట్లాడతన్నారు. వాడంత సంపాదించాడు. వీడంత కూడబెట్టాడు. అని రోజూ చెవులు కొరుక్కునేది మనం కాదూ. వాళ్లబ్బాయి అమెరికా వెళ్ళాడంటే.... వీళ్ళమ్మాయికి సింగపూరులో ఉద్యోగం వచ్చిందని గొప్పలు చెప్పుకునేది మనం కాదూ?. ఏది అవసరమో తెలీదు. సమాజానికి ఎంతో కొంత చేయటం మాటటుంచి, సమాజాన్ని చెడగొట్టటమే మనందరి పనయింది. అంతా చేసి ఇప్పుడు ఆకులు పట్టుకుంటే చేతులు కాలకుండా ఉంటాయా? వినియోగదారీ సమాజంలో బిడ్డని పడేసి అయ్యో, అమ్మో అంటూ సంప్రదాయాల కోసం పాకులాడ్డం అంత మంచిది కాదు. ఏంజేసినా ముందే చేయాలి." అప్పటిదాకా అందరి మాటలు వినీవినీ, ఇక వినలేనన్నట్లుగా సుదీర్ఘంగా నోరు విప్పాడు సీత దాయాది సూరయ్య.

అదే సమయానికి అంటూ జంగమదేవర వీరభద్రయ్య శంఖం పూరించాడు. అందరి నోళ్ళూ మూతపడ్డాయి. సీత శవ యాత్ర ప్రారంభం అయింది.

"నా పిల్లోడు ఏవి చేస్తాడో?

"మా వాడు కూడా ఇంతేనా???."

"దీనికంతటికీ కారణం సూరయ్య చెప్పనట్లుగా నిజంగా సమాజమే కారణమా;?"

"వినియోగదారీ సమాజం అంటే ఇట్లే ఉంటుందా?"

బోలెడు ప్రశ్నలు అందరి మనసులనూ వేధిస్తుండగా శవ యాత్రలో కదిలారు ఆ ఊరి జనం.

★

పుస్తక పరిచయం

కరెంటును కళ్ళకు కట్టిన పుస్తకం

కరెంటు గురించి వినని, తెలియని ఆధునిక మానవుడు ఉండడు. ఒక్క నిమిషం కరెంటు పోతే అల్లాడిపోతాం. ఇదంతా మనకు నిత్యానుభవమే. కరెంటు వాడుకోవడం, బిల్లు కట్టడం, కరెంటు పోతే సంబంధిత ఆఫీస్‌కు ఫోన్ చేయడం వరకే అందరికీ తెలును. గత కొన్ని సంవత్సరాలుగా విద్యుత్ అనేది పెద్ద చర్చనీయాంశంగా తయారైంది. కరెంటు కథ గురించి, దానిలోని లాభ నష్టాలు, కష్టసుఖాల గురించి కొందరికే తెలుసు.

కంటికి కనిపించని కరెంట్ వెనుక చాలా కథ ఉంది. ప్రభుత్వాలను పడగొట్టిన ఘనత కూడా ఉంది. అటువంటి కరెంటుకు సంబంధించి సామాన్యులకు తెలియని ఎన్నో విశేషాలు సచిత్రంగా, తేలికగా అర్థమయ్యేలా రచయిత ఈ పుస్తకం ద్వారా అందించారు. 'కరెంటును చూద్దాం' అనే పేరు పుస్తకానికి సరిగా సరిపోతుంది. డెబ్బయి పేజీల ఈ పుస్తకంలో అత్యంత విలువైన సమాచారం ఉంది. ఒక సబ్జెక్టుపై సరళమైన శైలిలో, బొమ్మలతో పుస్తకాన్ని ప్రచురించడం పాఠ్యగ్రంథాలకే పరిమితం. కాని ఈ పుస్తకం ప్రతి ఒక్కరూ చదవదగ్గది, చదవడం అవసరం కూడా.

విద్యుత్ అంటే ఏమిటి అనే అంశంతో మొదలై సంస్కరణల మీదుగా వెళ్ళి గత ఏడాది కేంద్రప్రభుత్వం చేసిన విద్యుత్ చట్టం మంచి చెడ్డలు చర్చించేవరకు అన్ని అంశాలూ ఇందులో ఉన్నాయి.

విద్యుత్ ఎలా తయారవుతుంది? ఎన్ని రకాలుగా తయారుచేయవచ్చు? అందుకు ఏమేమి అవసరమవుతాయి? ఉత్పత్తి కేంద్రాల నుండి మన ఇంటివరకు ఎలా చేరుతుందో వివరంగా తెలుసుకోవచ్చు. రాష్ట్రంలో అమలవుతున్న విద్యుత్ వ్యవస్థ, దాని నిర్మాణం పూర్వాపరాలు, బల్బులు, ఫ్యాన్, టెలివిజన్ వగైరా విద్యుత్ ఉపకరణాలు ఎన్ని గంటలు వాడితే ఎన్ని యూనిట్లు కరెంటు కాలుతుందనే విషయాన్ని కూడా శాస్త్రీయంగా వివరించారు.

రాష్ట్రంలో గత తెలుగుదేశం ప్రభుత్వం ప్రారంభించిన సంస్కరణలు, దాని విపరిణామాలు, ఛార్జీల భారం, ప్రభుత్వ వైఖరి, సంస్కరణల వల్ల కలిగే లాభనష్టాలు పుస్తకం ద్వారా తెలుసుకోవచ్చు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వం ప్రయివేటు ప్రాజెక్టులతో కుదుర్చుకొన్న విద్యుత్ కొనుగోలు ఒప్పందాలను సమీక్షిస్తానని



కరెంటును చూద్దాం!
రచన : కె. రఘు; వెల : 35/-;
పేజీలు : 68; **ప్రతులకు** : కె. మురహరి, 1-6-75/1, చైతన్యపురి కాలని, హైదరాబాద్; లైఫ్‌లైన్ కమ్యూనికేషన్, పద్మారావునగర్, హైదరాబాద్; జనవిజ్ఞాన వేదిక అన్ని కేంద్రాలలో; ప్రజాశక్తి బుక్‌హౌస్ అన్ని బ్రాంచీలలో; విశాలాంధ్ర బుక్‌హౌస్ అన్ని బ్రాంచీలలో; నవోదయ బుక్‌హౌస్, హైదరాబాద్; దిశపుస్తక కేంద్రం, హైదరాబాద్.

ప్రకటించింది. విద్యుత్ ఒప్పందాలు-వాటి పర్యవసానాలు, గత ప్రభుత్వం, ప్రయివేటు విద్యుత్ కంపెనీలు కలిసి ఆడిన నాటకం, ప్రజలపై వేసిన భారాలు అన్నింటినీ వివరంగా తెలుసుకొనే అవకాశం ఈ పుస్తకం ద్వారా కల్పించారు.

విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్-దాని విధులు, అధికారాలు, ఇలా విద్యుత్‌కు సంబంధించిన సమస్త సమాచారాన్ని రచయిత ఈ చిన్న పుస్తకంలో అందించారు. రచయిత కె. రఘు స్వయంగా విద్యుత్ ఇంజినీర్ కావడాన, విద్యుత్ సంస్థలో ఉద్యోగం చేస్తుండటం వల్ల అన్ని అంశాలను అధికారికంగా రాయగలిగారు. సంస్కరణల వల్ల విద్యుత్ సంస్థలకు, ప్రజలకు నష్టం కలుగుతుందని విద్యుత్ ఇంజినీర్లు చేసిన ఆందోళనకు నాయకత్వం వహించిన వారిలో ఒకరైన రఘు ప్రజల కోణం నుండే అన్ని అంశాలను స్పృశించారు. ఇంత మంచి పుస్తకాన్ని అందించిన రచయిత అభినందనీయుడు.

- ఇ.వి.

స్వీకారం



చేనేత
కవితా సంకలనం
సంపాదకులు : పున్న అంజయ్య;
వెల : 30/-; **ప్రతులకు** : పున్న అంజయ్య, సి 41, హౌసింగ్ బోర్డ్ కాలనీ, రాజీవ్‌పార్క్, నల్గొండ.



మానవ యంత్రం
రచన : డా॥ ఎస్. జనార్ధనాచారి;
వెల : 40/-; **ప్రతులకు** : సరస్వతి సదనము, స్వచ్ఛంద సేవా గ్రంథాలయ సంస్థ, వనస్థలిపురం, హైదరాబాద్; విశాలాంధ్ర బుక్‌హౌస్ అన్ని బ్రాంచీలు

ప్రపంచ ప్రసిద్ధిగాంచిన శిల్పాలకు, మంత్ర ముగ్ధుల్ని చేసే శిల్పసంపదకు, భారతీయ శిల్పుల నైపుణ్యానికి, అప్పటి రాజుల కళాభిమానానికి ఓ మచ్చుతునక చూడచక్కని సోమనాథ్‌పూర్.

చూడచక్కని సోమనాథ్‌పూర్

రాకెట్ల వీరన్న

సోమనాథ్‌పూర్‌లోని దేవాలయాన్ని త్రికూటాలయంగా పేర్కొంటారు. కేశవ, జనార్ధన. వేణుగోపాలస్వామి ఇక్కడ కొలువై ఉన్నారు. ఇది ప్రపంచంలోనే ప్రసిద్ధిగాంచిన శిల్పాలయాల్లో ఒకటి. భారతీయ శిల్పకళకు, శిల్పుల సృజనాత్మకతకు, వారి నైపుణ్యానికి సజీవ సాక్ష్యం ఈ ఆలయం. దీన్ని నిర్మించి 750 సంవత్సరాలయింది. 1268లో మైసూర్ మహారాజు కోశాధికారి సోమనాథప్ప దీనిని నిర్మించాడు. అందుకే ఈ ఊరును సోమనాథపూర్ అని, ఈ దేవాలయాన్ని సోమనాథ్‌పూర్ ఆలయమని అంటారు. ప్రతిభావంతులైన 7500 మంది శిల్పులు 40 సంవత్సరాలు కష్టపడితే ఈ నిర్మాణం పూర్తయిందని చరిత్ర చెబుతోంది. ఈ దేవాలయ కుడ్యాలపై 5000 శిల్పాలున్నాయి. నక్షత్రాకారంలో ఆలయ నిర్మాణం ఉంటుంది. ఇక్కడి శిల్పాలు అడుగు ముందుకు వేయనీయవు.



దేవాలయంలో ఉన్న 18 స్తంభాలు గుండ్రని ఆకారంలో రింగులు రింగులుగా చెక్కారు. ఆ రింగులను ఒకదానిలో ఒకటి ఇమిడ్చి జాయింట్ చేశారు. దానిని జాయింట్ అని ఎవరూ కనుక్కోలేరు. రాతితోనే దేవాలయానికి వెంటిలేటర్లు నిర్మించారు.

జనార్ధనుని శిల్పంలో గొంతు నుండి బొడ్డు వరకు చూస్తే



నంది మాదిరి, పూర్తిగా చూస్తే జనార్ధనుడి విగ్రహం మాదిరి అగుపిస్తుంది. ఒకే విగ్రహంలోనే రెండు, మూడు రకాల రూపాలు కనిపించేలా చెక్కారు. దేవాలయ మధ్య భాగాన ఉన్న "నాట్యమండపం" అద్భుతం, అమోఘం, ఆశ్చర్యం, భారతీయ శిల్పకళకు, అప్పటి శిల్పుల ప్రతిభాపాటవాలకు సజీవసాక్ష్యం ఈ నాట్య మండపం. ఆలయ కుడ్యాలపై 540 ఏనుగులు, 540 అశ్వాలు చెక్కారు. 24 రకాలుగా విష్ణుమూర్తి, ఉగ్రనరసింహ, వామనావతారం, నాట్యగణపతి, వీణాసరస్వతి, ఆదిశేష తదితర మూర్తులను అత్యద్భుతంగా చెక్కారు. ఏడు ప్రాణుల అవయవాలతో ఒక రూపాన్ని (హంసగా) చెక్కారు. దీనిగురించి వర్ణించడానికి ఎవరితరమూ కాదు. దేవాలయంపై పురాణ కథలను తెలిపే శిల్పాలు చెక్కారు. రావణాసుర వధ, ఐరావతం, పారిజాతాపహరణ. గోవర్ధనగిరి, రతీమన్మథులు, బకాసురవధ, మత్స్యయంత్రం ఇలా ఎన్నో పురాతన గాథలను ఈ శిల్పాలు తెలుపుతున్నాయి. ఈ ప్రముఖ దేవాలయం చుట్టూ 64 చిన్న దేవాలయాలు ఉన్నాయి.



ఈ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన శిల్పాలయాన్ని చూడటానికి దేశ, విదేశాల నుండి నిత్యం పర్యాటకులు వస్తుంటారు. మైసూర్ మహారాజైన హోయసాల చక్రవర్తి నరసింహ-3 (క్రీ.శ.1254 -1291) దగ్గర కోశాధికారిగా పనిచేస్తున్న సోమనాథప్ప దీనిని నిర్మించారు. దీనిని 1952లో కేంద్ర ప్రభుత్వం (కేంద్ర పురావస్తుశాఖ) వశపరచుకుంది.

ఈ ఆలయాన్ని కావేరి నది ఎడమవైపు భాగాన నిర్మించారు. ఇది మైసూరు జిల్లాలోని నర్సాపురం తాలూకా, సోమనాథ్‌పురం అనే గ్రామంలో ఉంది. జిల్లా కేంద్రానికి 24 కి.మీ. దూరంలో ఉంటుంది. ప్రముఖ పర్యాటక నగరమైన మైసూర్ నుండి ఇక్కడికి నిత్యం బస్సులు ఉన్నాయి. దేశవిదేశీ పర్యాటకులు మైసూరును దర్శించిన తర్వాత ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఇక్కడికి వస్తారు. ★

గాయపడిన సముద్రమే కరీముల్లా కవిత్వం



అరసవిల్లి కృష్ణ

గాయపడిన సముద్రం మాట్లాడుతుంది. నిత్యగాయాలకు, కవిత్వాన్ని వాహిక చేసుకుంది. గాయపడిన సముద్రపు భాష పదునెక్కింది. విభిన్న సాహితీ రూపాలలో విస్తరించింది. ప్రధానంగా కవిత్వం, ఓ ధిక్కార స్వరమైంది. "నేను పుట్టకముందే నా పేరు దేశద్రోహుల జాబితాలలో చేరిపోయింది" అన్న ఖాదర్ మొహిద్దీన్ నుండి "తల్లిపేగు తెంపుకొని పుట్టిన ఆదిమకాల, దళితుడ్ని అంటున్న షేక్ కరీముల్లా వరకు ముస్లిం వాద కవిత్వం తన స్పష్టమైన భావధారను వ్యక్తీకరిస్తూ ముందుకు సాగుతోంది.

బాబ్రీ మసీదు విధ్వంసం తర్వాత ఓ చారిత్రక కట్టడం నేలకొరిగిన తర్వాత... ముస్లింవాద కవిత్వం ఓ ఉద్యమ రూపంగా ముందుకు వచ్చింది. భిన్నత్వంలో ఏకత్వం అనే వాతావరణం పరిఢవిల్లుతున్న భారతీయ సమాజంలో కొన్ని అలజడులు, కొన్ని ఘర్షణలు ఉన్నా వాటికి రాజకీయ నేపథ్యముంది. అయితే డిసెంబర్ ఆరు తర్వాత భారతీయ సామాజిక జీవనంలో విభజన రేఖ స్పష్టంగానే గీయబడింది. 90వ దశకంలోనే ప్రధానంగా సాంస్కృతిక జాతీయవాదం. ప్రధాన భూమికగా విభిన్న ప్రజల విశ్వాసాలపై రుద్దబడుతున్న సందర్భంలో మైనార్టీ సమాజంలో అభద్రత చోటు చేసుకుంది. తమ మట్టిపై తామే పరాయివారిగా చిత్రించబడుతున్న సందర్భం ముందుకు వచ్చింది. విభజన రేఖల స్వరం బలంగా వినిపిస్తున్నవేళ ఛాందసవాద భావాలను తొలగించుకొని, వామపక్ష దృక్పథంతో తనలోని వేదనల్ని, నిరసనల్ని బలంగా వినిపిస్తున్న కవి షేక్ కరీముల్లా. గాయసముద్రం 'నా రక్తం కారుచౌక', 'థూ' అనే కవితా సంపుటిల ద్వారా కవితాభిమానులకు చేరువైన కరీముల్లా

పదండి.. ఏరువాక సాగుదాం...!!

ఓ రైతన్నలారా!
భరతజాతికి...
గుండెకాయలు మీరు!
ధరణీ తల్లికి ముద్దు బిడ్డలు మీరు!!
సకల జనులకు...
తిండి గింజలు మీరు!
దేశ సిరిసంపదలకు...
మూలాలు మీరు!!
మీరు వేసిన పూలపాన్పులపై
హాయిగా నిద్రించే ఏలికల
కదలికలకు కారణభూతులు మీరు!
తిండికి, బట్టకు, నిద్రకు మీరు
దూరమైన పట్టని వారున్నారేమో కానీ
వాళ్ళ తిండికి, బట్టకి, నీడకు
సర్వసుఖాలకు మూలం... మీరెక్కలు!
మీ జీవనాడులు!! అవే లేకుంటే??
అజీర్తి చావులనీ...
అనారోగ్య చావులనీ...
అంతా బాగుందనీ...
దేశం వెలిగిపోతుందని... మిమ్మల్ని
గేలిచేసిన వారిని...
పాతాళానికి పాతిబెట్టి... జాతియావత్తు
గర్వించేలా చారిత్రక తీర్పునిచ్చారు!!



కానీ...? మిము పట్టిన అప్పుల జలగలు
మీ రక్తాన్ని పీల్చడం ఆపలేదుగా..?!
నిజమే..! కొత్తవాళ్ళ కోటి ఆశలగాలి
మిమ్ముతాకేదెన్నడో? మిమ్ము పట్టిన
జలగలు వదిలేది ఎన్నడో??
అహర్నిశలు మీ.. స్వేదం చిందించినా...
మూలుగుతూనే వున్నారు..
మీరెక్కలు ముక్కలయ్యేలా... శ్రమించినా..
విరుగుతూనే వున్నాయి
చేనేత మగ్గాలు??
కానీ... కష్టాలు కలకాలముండునా
ధైర్యంగా ఉండండి..
మరణాల దారి వీడండి!
కొందరు చైతన్యవంతులు
ఇచ్చిన తీర్పుతో... మార్పుతో
నలుదిశలా ఎర్రజెండా
ఋతుపవనాలు బలంగా వీస్తున్నాయి..
ఆత్మస్థైర్యంతో...
సంతోషంగా.. ఏరువాక సాగండి!
నేలతల్లికి నమస్కరించి
నాగలి పట్టండి!!

- వేంపాటి బ్రహ్మయ్య

హిందువైనా – ముస్లిం అయినా కన్నీరొక్కటే, కష్టాలొక్కటే అనే భావాన్ని హృదయపు లోతుల్లో దాచుకున్న కరీముల్లా, ప్రతి పద్యంలోనూ లౌకిక భావధారను వ్యక్తీకరిస్తున్నారు.

దేశభక్తంటే నీకు..
ఓ జెండా కర్ర కావచ్చు.
రంగురంగుల బొమ్మ కావచ్చు.
మహా అయితే క్రికెట్ ఆట
కావచ్చు.
నా కలా కాదు.
ఈ దేశమంటే
అమ్మరా...

అని దేశభక్తికి అసలు సిసలైన నిర్వచనం చెబుతున్నాడు. క్రికెట్ క్రీడ .. జెండాకర్ర దేశభక్తికి కొలమానాలు కావు. మనుషుల్ని ఆలింగనం చేసుకోవడం. సరిహద్దు గీతలకు అతీతంగా మానవతావాదిగా ఉండటమే దేశభక్తికి కొలమానం అని అంటున్నాడు కరీముల్లా.

దేశభక్తికి మతం
ముసుగేసి
నీ అజ్ఞానపు పొరల్లో
కురకురలాడుతున్న
వైరస్‌కు మందేలేదురా!

అంటున్న కవి అంతరంగ చిత్రం. ఈ దేశంలోని మైనార్టీలందరిది. వారి తరఫున వారి భావనా చిత్రాన్ని కరీముల్లా వ్యక్తీకరించాడు.

పొద్దు పొడిచిందో
లేదో
ఇల్లంతా బుష్ బూచల్లి
ఊద్ కడ్డీలా
కాలుతున్న అమ్మిజాన్
పొగచూరై
మసిబారుతుంది.

అమ్మ గురించి అద్భుతమైన కవిత రాశారు. కరీముల్లా చెల్లి ఎదిగే కొద్దీ అమ్మ తరగడం తెల్సు అని అంటారు. భారతీయ సమాజంలోని తల్లుల త్యాగనిరతిని, ముస్లిం భావ ప్రతీకలతో వ్యక్తీకరించాడు. అమ్మిజాన్ కవిత కరీముల్లా ఒక్కరిదే కాదు. అమ్మను ప్రేమించే కోట్లాది ప్రజలది.

నా తరఫు మీ వకాల్తా ఎందుకు?
మీ డిసెంబర్ పరామర్శల్ని
నమ్మేకదరా
మైలపడ్డ మసీదై నిలబడ్డాను.
డిసెంబరు ఆరు

తర్వాత, ముందు. లౌకిక వాదం అనే పదం ఓ ఫ్యాషన్‌గా మారింది. మసీదు ధ్వంస రచన అనంతరం. కుహనా లౌకిక వాదుల అంతరంగాన్ని వీక్షిస్తే. డిసెంబర్ పరామర్శల ఓ బూటకమని. చరిత్ర చెబుతూనే వుంది. ఈరెండో కోణాన్ని కరీముల్లా నిర్భయంగా వ్యక్తీకరించాడు.

ఇలా షేక్ కరీముల్లా ఈ మట్టి వారసునిగా, ముస్లింవాద కవిగా తనలోని బాధను, అభద్రతను వ్యక్తీకరించాడు. విమర్శకులు కరీముల్లాను భారతీయ ముస్లిం కవి అనడం విడ్డూరం. ఈ మట్టి వాసనను వారసత్వంగా స్వీకరించిన ఈ గడ్డపై బొడ్డు పేగు తెంచుకున్న ఎవరైనా మతం పేరిట విడగొట్టడం ఆలోచనా పరులు, బుద్ధిజీవులు, అనవలసిన పద ప్రయోగం కాదు. షేక్ కరీముల్లా ఈ దేశపు కవి. జీవనదుల ప్రవాహ గానంలో ప్రవహిస్తున్న కవి. నైసర్గిక ఎల్లలకు అతీతంగా గొంతు విప్పుతున్న కవి. ఎక్కడైతే అసమానతా గుజరాత్ గాయాలు ఉంటాయో అక్కడ కరీముల్లాల స్వరం అవసరం.

ఈ క్రమంలోనే కరీముల్లా తనను తాను వ్యక్తీకరించుకున్నాడు.

అపరమేధోకురూపి
నేను టెర్రరిస్టును కాను
నా పిల్లలు భావి
టెర్రరిస్టులు కాదు.
చరిత్ర నిండా
మరకలంటడానికి
నా రక్తం కారుచౌక
అంతకన్నా కాదు.

అంటున్న కరీముల్లా ఈ రోగగ్రస్థ సమాజానికి అవసరమైన కవి. ★

ప్రపంచబ్యాంకు రుణాలు

కార్టూన్ చిత్రంలోని
సుందర భవనాన్ని చెదపురుగులు
క్షణాల్లో, సంపూర్ణంగా
ఆరగించిన చందంగా...
ఏడుకోట్ల తలలు
తాకట్టు పెట్టి తెచ్చిన
ఏభైవేల కోట్ల రూపాయల
ప్రపంచ బ్యాంకు రుణాలు
మైనస్ సాధించిన ప్రగతి
ఈజ్ ఈక్వల్టు
అవినీతి గాడిదలు ఆరగించిన
కరెన్సీ కట్టలు
ఎంతవేగంగా
ప్రభుత్వ రుణాలు
పెరుగుతున్నాయో
అంతేవేగంగా
ప్రభుత్వ ఆస్తులు
అమ్మకానికొస్తున్నాయి.
కాని...
అవినీతి గాడిదల అంతస్తులు
ఆకాశాన్నంటుతున్నాయి.
అందరుగ్రౌండుల్లో
అద్భుతాలవుతున్నాయి.
ఎందరి కన్నీళ్ళను
పిండుకున్నారో
ఇండ్లముందు ఫౌంటేన్లయి
పారుతున్నాయి
ఎన్ని శరీరాల్లో చెమట
పీల్చేసుకుంటున్నారో
ఇంటికప్పులపై
స్విమ్మింగ్ పూల్లై వెలుస్తున్నాయి.
రికార్డులకే పంపిణీ పరిమితం
చేసి
ఎందరి పనిముట్లు
కరిగించుకున్నారో
వాడింటిముందు లాన్లలో
ఉయ్యాల్లై నిలుస్తున్నాయి.

- ఎల్లూరి రాంనారాయణ

ADVOCATE

న్యాయసలహాలు

జి.ఎల్.నరసింహారావు, హైకోర్టు న్యాయవాది

న్యాయసలహా ఇవ్వగలరు

నా కేసు పూర్వాపరాలు విన్నవించుకొంటున్నాను. మొదటి నుండి కేసులో వున్న విషయం గురించి ఎవరూ తగిన శ్రద్ధ వహించి వుండలేదు. ఇవ్వవలసిన బాకీకి సంబంధించిన 33, 80, 75 రూపాయలకు డి.డి.లు ఇవ్వవలసినదిగా నేను ట్రెజరీ బిల్లు పుస్తకంనందు సంబంధిత ఎస్.టి.ఓ. గారిని రిక్వెస్ట్ చేయడం జరిగింది. ఆ డబ్బు క్యాష్ రూపంలో డ్రా చేసి నేను తినేసినట్లు కేసు వేశారు. జడ్జిగారు వాళ్ళు వేసిన డాక్యుమెంట్ మొత్తం పరిశీలించినా ఈ కేసు తీసుకొనే పరిస్థితి ఉత్పన్నం గాదు. సాక్షులనుగాని, లాయర్ నోటీస్‌ను గాని, డాక్యుమెంట్‌ను పరిశీలన చేయకుండా కేసును రిజిస్టర్ చేశారు. నన్ను 25-1-98 నుండి 14-8-2002 వరకు హింసించారు. ఈ విషయంలో ఎవరిని బాధ్యులను చేయాలి? ప్రభుత్వ పత్రాలను వక్రీకరించి నన్ను ఏ ఏ సెక్షన్స్ కింద నమోదు చేశారో వారికి కూడా ఆ సెక్షన్స్ అన్వర్తించవా? ప్రతి వ్యక్తి టి.ఏ. బిల్స్ రాలేదు అని కోర్టుకు వెళ్ళవచ్చా? ఉన్నతాధికారులకు తెలియజేస్తే నా మీద చర్య తీసుకోరా? ఈ విషయంలో న్యాయస్థానాన్ని ఆశ్రయించడం ఎంతవరకు సమంజసం? ఇది ప్రైవేటు కేసా లేక డిపార్ట్‌మెంటల్ కేసా? ఈ కేసు మొత్తం వక్రమార్గంలో జరిగినట్లు నేను భావిస్తున్నాను. మీరుకూడా అట్లా భావిస్తే అందుకు బాధ్యులైన వారిపై ఏ విధంగా చర్య తీసుకోవాలో దయచేసి నాకు తెలియచేయండి. అందుకు నేను సిద్ధంగా ఉన్నాను. తగిన న్యాయ సలహా ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

- ఎ.ఆంజనేయులు, అద్దంకి.

మీరు పంపించిన డాక్యుమెంట్లు అన్నీ పరిశీలించిన మీదట మిమ్మల్ని కావాలనే క్రిమినల్ కేసులో ఇరికించడం కోసం ఈ కేసును దాఖలు చేసినట్లు కనిపిస్తోంది. న్యాయమూర్తిగారు సంతృప్తి చెందిన మీదనే మీకు బెయిలబుల్ వారంటు వచ్చింది. న్యాయనిర్ణయ ప్రక్రియలో పూర్వాపరాలు పరిశీలించిన మీద మీ పైన కేసు లేదని కోర్టు తీర్పు చెప్పింది. మిమ్మల్ని మానసికంగా బాధపెట్టడం కోసం పై విధమైన కేసు దాఖలు చేసినట్లు తెలుస్తోంది. మీపై తప్పడు కేసు పెట్టినందుకు పరువునష్టం దావా (సివిల్ దావా) లేదా అతనిని శిక్షించవలసిందిగా కోరుతూ క్రిమినల్ కేసుగాని మీరు ప్రైవేటు దావా వేయవచ్చు.

పెళ్ళికి డబ్బు అందుతుందా?

నాకు 1982లో వివాహం జరిగింది. 83లో ఒక పాప పుట్టింది. వివాహం అయిన తరువాత నా భర్తకు రైల్వేలో గాజువాకలోనే ఉద్యోగం వచ్చింది. ఉద్యోగం కోసమని మా పుట్టింటి వాళ్ళు పెట్టిన బంగారం తీసుకున్నారు. దాని గురించి తగవు పెట్టుకొని నేను, పాప నిద్రపోతున్నప్పుడు కత్తితో పొడవబోయారు. దానికి భయపడి పాపని తీసుకొని నేను మా పుట్టింటికి వచ్చేశాను. రెండు, మూడు సంవత్సరాలు అక్కడే ఉండిపోయాను. నేను పుట్టింట్లో వున్న సమయంలో ఇంకో యువతిని ఇంట్లో ఉంచుకున్నాడు. తగవు పెట్టుకుంటే ఇద్దరినీ ఉండమన్నాడు. ఏడాది గడిపాను. పిల్లకి 10 సంవత్సరాలు వచ్చింది. మరలా నా మీద హత్యాయత్నం చేయబోయాడు. చాలా చిత్రహింసలు పెట్టారు. పక్కవూరు ఏతపాలెంలో 5 సంవత్సరాలు వున్నాను. ఒంటరిగా బతకలేక పుట్టింటికి వెళితే నాకు మరో పెళ్ళి చేశారు. పిల్ల తాతగారింట్లో వుంది. ఇపుడు పిల్లకి 21 సంవత్సరాలు. తాతయ్యగారు ఇన్నాళ్ళు పెంచారు. పెళ్ళి సంబంధాలు వస్తున్నాయని వాళ్ళ నాన్నగారిని పెద్దమనుషుల ద్వారా అడిగిస్తే ఏమీ మాట్లాడలేదు. 99వ సంవత్సరంలో లాయరు గారి ద్వారా కోర్టులో కేసు పెట్టాము. 80 వేలు ఇస్తామన్నారు. పెళ్ళి ఖర్చుకి, లాయరుకి చాలా డబ్బు ఖర్చయింది. లాయర్ డబ్బు వస్తాయంటున్నారు. కాని ఇవ్వలేదు. అమ్మాయికి పెళ్ళి సంబంధం కుదిరింది. చేతిలో డబ్బులు లేవు. నెలకి 2500 వస్తాయన్నారు. అవి కూడా రాలేదు. అతని జీతం రు.12,000/-. ఇప్పుడు ఏమి చేయాలో తెలియడం లేదు. తమరు నాకు, అమ్మాయి పెళ్ళికి డబ్బులు వచ్చేటట్లు తగు సలహా ఇవ్వగలరు.

- కె.కనకమహాలక్ష్మి, రేవిడి, విశాఖజిల్లా

మీరు ఈపాటికే దావా వేసి వున్నారు. మీ అమ్మాయి పెళ్ళి చేయవలసిన బాధ్యత తండ్రిగా అతనిపై ఉంది. మీరు రు.80 వేలు అని చెప్పారు. అంటే బహుశా కేసు అయిపోయి ఉండవచ్చు. ఎక్స్‌క్యూషన్ పిటిషన్ వేసి డబ్బు పొందాల్సి ఉంటుంది. తప్పక డబ్బులు వస్తాయి. మీరు చింతించాల్సిన పనిలేదు.

రుచి

రవ్వ కజ్జికాయలు

కావలసిన వస్తువులు:

బొంబాయి రవ్వ: అర కిలో
కొబ్బరి: ఒక కిలో
పంచదార: ఒకకిలో
తెల్ల నువ్వులు: వంద గ్రాములు
డాల్డా: వంద గ్రాములు
నెయ్యి: 50 గ్రాములు
గసగసాలు: వంద గ్రాములు
యాలకులు: 10 గ్రాములు
మైదా: ఒక కిలో
నూనె: ఒక కిలో

తయారుచేసే విధానం:

రవ్వను పురుగులు లేకుండా శుభ్రం చేసుకోవాలి. పంచదారను మిక్సీలో పొడి పట్టుకోవాలి. యాలకులు కూడా పొడి చేయాలి. గసగసాలు, నువ్వులను కొంచెం నెయ్యి వేసి విడివిడిగా వేయించాలి. కొబ్బరి తురుముకోవాలి. రవ్వను కమ్మటి వాసన వచ్చేలా నెయ్యి వేసి వేయించాలి. వీటన్నింటినీ కలపాలి. మైదాపిండిలో డాల్డా వేసి నీళ్ళు పోసి పూరీ పిండిలాగా కలుపుకోవాలి. దానిని చిన్న ఉండలుగా చేసి పూరీలాగా వత్తుకోవాలి. కజ్జికాయ చెక్కలో ఈ పూరీ పిండి పెట్టి మధ్యలో రవ్వ మిశ్రమాన్ని గరిటెతో పోయాలి. కజ్జికాయలు వత్తాలి. పొయ్యి మీద బాండీ పెట్టి నూనె పోసి కాగనివ్వాలి. కాగిన నూనెలో కజ్జికాయలు పగలకుండా జాగ్రత్తగా వేపుకోవాలి. ఇలాగే మొత్తం వేయించుకోవాలి. ఆరిన తరువాత డబ్బాలో పెట్టుకోవాలి. ఇవి 20 రోజులు నిల్వ ఉంటాయి.

జొన్న రొట్టెలు



కావలసిన వస్తువులు:

తెల్ల జొన్న పిండి: ఒక కిలో
ఉప్పు: తగినంత

తయారుచేసే విధానం:

జొన్న పిండిని జల్లించి ఉప్పు కలిపి నీళ్ళు బాగా కలపాలి. నిమ్మకాయంత ఉండలు చేసి పొడి పిండిలో చపాతీలాగా పల్చగా చేత్తో వత్తుకోవాలి. అట్ల పెనం పొయ్యి మీద పెట్టి బాగా కాలనివ్వాలి. రొట్టెను పెనం మీద వేసి కాలనివ్వాలి. పైన తడి గుడ్డతో తుడవాలి. మరల తిరగేయాలి. ఇది బాగా పూరీలాగా పొంగుతుంది. ఇది వేడిమీదే తినాలి. ఏ కూరైనా బాగుంటుంది. ఇది చాలా బలమైన ఆహారం. నూనె లేకుండా కాల్చుతాం కాబట్టి ఆరోగ్యానికి చాలా మంచిది. అందరూ తిన వచ్చు.



So! Now You Don't Know What To Do?

Stop Worrying

When TOE is here

FOR INSTANT HELP

Call 9810058868

011-32358679/35003373

Also May Contact :

The Offset Engineers

......a name behind the print media

C-9, Harbans Bhawan No. 1, D.D.A Business Complex,
Near Delhi Cantt. Flyover, Nangal Raya, New Delhi - 110 046 (India)

Tel. : 011-28520853/54 Fax. : 91-11-28524564 E-mail : Offset1@vsnl.com